@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
ఆదివారం 20 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

### సొంత నియోజకవర్గంలో
# పవన్ కల్యాణ్ పర్యటన




- పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్
- రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్‌కు శ్రీకారం
- మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

**అమరావతి**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సోమవారం, - మిగతా3లో

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

- తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోం
- నగదు మాత్రమే తీసుకుంటాం
- రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే






## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

- 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు'
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ
- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా

## నీటి వనరుల నిర్వహణపై
# ప్రత్యేక దృష్టి

- రాష్ట్రంలోని 513 మండలాల్లో కరవు
- అధికారుల ప్రాథమిక అంచనా
- వర్షాభావ పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు
- సూక్ష్మ సేద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలిచ్చారు.
- పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి



**అమరావతి**

ఏపీలో 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి హై అలర్ట్ ప్రకటించారు. రైతు పంటకు భరోసా, ప్రజలకు నీటి భద్రతే లక్ష్యంగా సీఎం ముందస్తు యాక్షన్ ప్లాన్‌కు దిశానిర్దేశం చేశారు. వర్షాభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి అక్టోబర్ 1న కరవు మండలాలను ప్రకటించాలని ఆదేశించారు. పంట నష్టం రాకుండా ఇప్పటి నుంచే చర్యలు మొదలు పెట్టాలని, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని తాగునీటి ఎద్దడి రాకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు రాష్ట్రంలో నెలకొన్న కరవు ముప్పుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ వ్యాప్తంగా కరవు ప్రభావాన్ని ఎప్పటికప్పుడు - మిగతా3లో



## దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

- విద్యార్థులు ప్రశ్నించడం ఆ సిస్టమ్‌కు ఇష్టం లేదు
- ఆ అరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు
- ఛాత్రో కీ గూంజ్ ప్రచారంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశమంతా ఒక వ్యవస్థ చేతిలో బందీగా ఉందని ఆరోపణలు
- విద్యార్థులు ప్రశ్నిస్తున్నందుకు ఆ సిస్టమ్ వారిని భయపెడుతోందన్న కాంగ్రెస్ నేత



## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది


- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దోభాల్
- దేశం అద్భుతమైన భవిష్యత్తు వైపు అడుగులేస్తోందని వెల్లడి
- 2047 వరకు ఉన్న సమయం నిజమైన 'అమృత కాలం' అని వ్యాఖ్య



## నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం!
- దేశాన్ని వీడుతున్న నైరుతి రుతుపవనాలు
- సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి తిరోగమనం ప్రారంభం
- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఐఎండీ ప్రకటన

## త్వరలో విశ్వనగరంగా
# విశాఖ




- 28,445 కుటుంబాలకు యాజమాన్య హక్కులు
- లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్‌లను పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు
- దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ

**విశాఖపట్నం**

కూడు, గూడు, గుడ్డ అనే ఎన్టీఆర్ నినాదాన్నే తాము విధానంగా మార్చుకుని పేదలందరికీ నివాస వసతి కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28 వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలను చంద్రబాబు అందించారు. లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించి సుభాకాంక్షలు తెలియజేశారు. వేల మంది ప్రజలకు ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తున్న ఈరోజు తన జీవితంలో మర్చిపోనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా జీవితం ధన్యమైంది, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తున్నా. 11 మండలాలకు చెందిన 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మీరు ఉండే ఇళ్లపై సర్వహక్కులు ఇకనుంచి మీవే. పేదలకు పట్టాభిషేకం - మిగతా3లో



## టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

- బెంగాల్ ఉపఎన్నికల్లో టీఎంసీ పేరు, గుర్తు వాడొద్దన్న ఈసీ
- ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం

## స్థానిక ఎన్నికల్లో
# కూటమిదే విజయం..



- 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం
- ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనేది ముఖ్యం కాదన్న మనోహర్
- కచ్చితంగా విజయం సాధించే స్థానాల్లో పోటీ చేయడమే ముఖ్యమని వ్యాఖ్య
- పవన్ కల్యాణ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నారని వెల్లడి

# దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీ

దేశమంతా ఓ సిస్టమ్ చేతిలో బందీగా ఉందని, విద్యార్థులు ప్రశ్నలు అడగడం కూడా ఆ వ్యవస్థకు ఏ మాత్రం ఇష్టం లేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం రోజు మధ్యప్రదేశ్ ఇండోర్‌లో నిర్వహించిన ఛాత్రోం కీ గూంజ్ (విద్యార్థుల గొంతుక) కార్యక్రమంలో ఆయన విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా వ్యవస్థ, దేశంలోని సంస్థల పనితీరుపైనా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులే దేశ భవిష్యత్తు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. విద్యార్థుల్లేకుండా ఏ దేశమూ గొప్పగా ఎదగలేదని ఆయన అన్నారు. విద్యార్థులు ప్రశ్నలు అడగడం, వ్యవస్థను ప్రశ్నించడం అనేది ప్రజాస్వామ్యానికి అవసరమని, కానీ ఇక్కడ విద్యార్థులు ప్రశ్నలు అడగటం వల్లే వ్యవస్థ వారిని భయపెడుతోందని రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని ముఖ్యంగా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యుల ఎదుగుదల, దేశంలోని వ్యాపార రంగంలో కొందరి ఆధిపత్యం, న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల పనితీరుపైనా ప్రశ్నలు అడుగుతారని రాహుల్ గాంధీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి, అంధభక్త్‌కు ఉన్న వ్యత్యాసం గురించి రాహుల్ స్పష్టంగా వివరించారు. 'విద్యార్థి నిరంతరం ప్రశ్నలు అడుగుతాడు. కొత్త విషయాల్ని తెలుసుకోవాలనే కుతూహలంతో ఉంటాడు. విద్యార్థి కాబట్టే అమిత్ షా కుమారుడు క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఎలా అయ్యాడు? ఇద్దరు వ్యక్తులు దేశంలోని వ్యాపారాలన్నింటినీ ఎలా కబ్జా చేశారు? న్యాయ వ్యవస్థ, ఎన్నికల సంఘం తమ బాధ్యతల్ని ఎందుకు సరిగా నిర్వహించడం లేదు.' అని ప్రశ్నిస్తున్నాడని రాహుల్ అన్నారు.



అదే అంధభక్త్ గురించి ప్రస్తావించిన రాహుల్ గాంధీ– 'అంధభక్తుడు ఎలాంటి ప్రశ్నలు అడగడు. మోదీని విష్ణువు అవతారంగా భావిస్తూ తనదైన ఊహా ప్రపంచంలో బతుకుతాడు. అంధ్‌భక్త్ పిరికివాడు. మన పాఠశాలలు, కాలేజీల పరిస్థితి ఎందుకు దిగజారింది? మౌలిక సదుపాయాలు ఎందుకు దెబ్బతిన్నాయి? ప్రశ్నాపత్రాలు ఎందుకు లీక్ అవుతున్నాయో అంధ్‌భక్త్ ఎప్పటికీ ప్రశ్నించడు.' అని రాహుల్ అన్నారు. అందుకే ప్రశ్నలు అడిగే విద్యార్థుల్ని కాకుండా, అసలేం ప్రశ్నలు వేయకుండా నమ్మే వ్యక్తుల్ని వ్యవస్థ కోరుకుంటోందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సంతోషంగా లేరని, అసౌకర్యంగా, ఒత్తిడిలో ఉన్నారని, వారి భవిష్యత్తుపై వారికి స్పష్టమైన నమ్మకం కూడా కనిపించట్లేదని అన్నారు.

**ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు: రాహుల్ గాంధీ**

ఇదే సమయంలో దేశంలోని ప్రస్తుత వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేస్తూ– ఈ వ్యవస్థ వెనుక ఆరుగురు కీలక వ్యక్తులు ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో పాటు పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీల పేర్లను ప్రస్తావిస్తూ వీరే వ్యవస్థను నడిపిస్తున్నారని ఆరోపించారు. అజిత్ డోభాల్ సోషల్ మీడియా సహా అనేక వ్యవస్థల్ని నియంత్రిస్తున్నారని, ఫోన్ ట్యాపింగ్, కమ్యూనికేషన్ వ్యవస్థలపై నిఘా పెట్టి సమాచారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా కు చేరవేస్తారని ఆరోపించారు. ఇంకా వివిధ సంస్థల్లో తమకు అనుకూల వ్యక్తులనే వ్యవస్థ నియమించు కుందని మండిపడ్డారు. మోహన్ భాగవత్ సిద్ధాంతపరమైన అంశాల్ని పర్యవేక్షిస్తారని, ఇంకా అంబానీ, అదానీ వ్యవస్థకు ఇరువైపులా ఆర్థిక శక్తులుగా ఉన్నారని అన్నారు.

తన ప్రసంగంలో ఇంకా ఇతర సమస్యలపై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇంకా సుమారు లక్ష పాఠశాలలు మూతపడ్డాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. మూతపడ్డ పాఠశాలల్లో 55 శాతం ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల కొరత వంటి అంశాలపై విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఛాత్రోం కీ గూంజ్ ప్రచారం ద్వారా కాంగ్రెస్ విద్యార్థులు, యువత సమస్యల్ని తెలుసుకుంటోంది. ముఖ్యంగా పలు పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలు, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో పెరుగుతున్న ఫీజులు, ఉద్యోగ నియామకాల్లో సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై పోరాడుతోంది. ఇప్పటికే కొద్ది నెలలుగా రాహుల్ గాంధీ దేశంలోని పలు నగరాల్లో (కోటా, డేహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్, పుణె) ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు.

# నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

భారతదేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం ముగింపు దశకు చేరుకుంది. దేశంలో రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. 2026, సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు వెనక్కి వెళ్లినట్లు భారత వాతావరణ శాఖ (×వీణ) తెలిపింది. సాధారణంగా సెప్టెంబర్ 17 నాటికే రాజస్థాన్ నుంచి ఈ నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా, ఈ ఏడాది 2 రోజులు ఆలస్యంగా తిరోగమనం ప్రారంభమైంది. ఐఎండీ ప్రకారం రాబోయే 3 నుంచి 4 రోజుల్లో రాజస్థాన్‌లోని ఇతర ప్రాంతాలతో పాటుగా పంజాబ్, కచ్, సౌరాష్ట్రలోని కొన్ని ప్రాంతాల నుంచి కూడా ఈ రుతుపవనాలు వెనక్కి వెళ్లడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

**జూన్ 4న కేరళలోకి ఎంట్రీ– జులై 9న దేశమంతటా విస్తరణ**

ఇక ఈ ఏడాది జూన్ 4న కేరళలోకి తొలుత నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. తర్వాత క్రమక్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. జులై 9 నాటికి దేశం మొత్తం రుతుపవనాలు వ్యాపించాయి. ఇప్పుడు సెప్టెంబర్ మూడో వారంలో పశ్చిమ రాజస్థాన్ నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమైంది. అయితే ఈ సారి నైరుతి రుతుపవనాల సీజన్‌లో దేశవ్యాప్తంగా వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. ఐఎండీ డేటా ప్రకారం జూన్ 4 నుంచి సెప్టెంబర్ 19 వరకు దేశవ్యాప్తంగా చూస్తే వర్షపాతం లోటు 15 శాతంగా ఉంది. వర్షపాతం లోటు అధికంగా ఉన్న ప్రాంతాల్లో దక్షిణ ద్వీపకల్పం ఉంది. దేశంలోనే అత్యధికంగా



ఇక్కడ ఏకంగా 29 శాతం లోటు వర్షపాతం నమోదైంది.

**ఒక్క జులైలోనే అధిక వర్షపాతం నమోదు**

ఈ రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు జులై నెలలో మాత్రమే అధిక వర్షపాతం నమోదైంది. అంటే ఈ ఒక్క నెలలోనే సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షపాతం (సర్‌ప్లస్) నమోదైందన్నమాట. జులై నెలలో సగటు సాధారణ వర్షపాతం 280.5 మిల్లీమీటర్లు కాగా, ఈ ఏడాది జులైలో ఏకంగా 283.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంతకుముందు జూన్ నెలలో పరిస్థితి భిన్నంగా ఉంది. వాస్తవానికి రుతుపవనాలే పలు ప్రాంతాల్లో కాస్త ఆలస్యంగా వచ్చాయంటే, వర్షాలు కూడా అంతంత మాత్రంగానే కురిశాయి. సాధారణంగా జూన్‌లో 165 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 106.8 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో జూన్ నెలలో దేశవ్యాప్తంగా చూస్తే 35 శాతం లోటు వర్షపాతం (డెఫిసిట్) నమోదైంది.

గత నెల ఆగస్టులో కూడా పరిస్థితులు ఏమంత మెరుగ్గా లేవు. ఆగస్ట్ 31న ఐఎండీ నెలవారీగా విడుదల చేసే డేటా ప్రకారం చూస్తే ఆగస్టులో దేశవ్యాప్తంగా 213.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 2001 తర్వాత ఆగస్ట్ నెలలో నమోదైన ఏడో అత్యల్ప వర్షపాతం ఇదే కావడం గమనార్హం.

**ఎల్‌నినో ఎఫెక్ట్‌తోనే లోటు వర్షపాతం**

ఈ 2026 ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం తగ్గడానికి ప్రధాన కారణాల్లో పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడటం. సదర్న్ ఆసిలేషన్ (జుచీూా) అనే వాతావరణ వ్యవస్థలోని 3 దశల్లో ఈ ఎల్‌నినో ఒకటి. ఇక్కడ పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పులతో పాటు ఇంకా వాతావరణ మార్పులు కూడా సంభవించే పరిస్థితి ఏర్పడుతుంది. దీని వల్ల వర్షపాతాలు తగ్గడమే కాకుండా వాతావరణంలో వేడి విపరీతంగా పెరుగుతుంది. సకాలంలో వర్షాలు కురవవు. అదే విధంగా అకాలంగా ఉరుములు, మెరుపులు సహా వడగండ్ల వానలకు దారితీస్తుంది. కొన్ని చోట్ల కురవాల్సిన దాని కంటే తక్కువగా, కొన్ని చోట్ల అకాలంగా కురుస్తుంటాయి. రుతుపవనాలు ముగిసే సమయంలో అకస్మాత్తుగా భారీ వర్షాలు కూడా పడే ప్రమాదం ఉందని గతంలోనే ఐఎండీ హెచ్చరించింది. ఇక ఎల్‌నినోకు వ్యతిరేకంగా ఉండే దశను లా నినా (ఞఖ చీఱఅఖ) అని పిలుస్తారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. మధ్యలో న్యూట్రల్ ఫేజ్ కూడా ఉంటుంది.

# టీఎంసీ పేరు, గుర్తు వివాదం
# ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత


తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు ఇప్పుడు న్యాయస్థానం ముందుకు చేరాయి. పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బంగాల్ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ నేత మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పార్టీకి చెందిన రెండు వర్గాలు– ఏఐటీసీ పార్టీ పేరు, గుర్తు, సంస్థాగత నియంత్రణపై హక్కు కోరుతున్న నేపథ్యంలో అసలు పేరు, గుర్తును తాత్కాలికంగా నిలిపివేసింది. 'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరుతో పాటు పార్టీకి రిజర్వ్ చేసిన 'పూలు, గడ్డి' గుర్తును రెండు వర్గాలు ఉపయోగించకూడదని ఈసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పార్టీపై హక్కు విషయంలో తుది నిర్ణయం తీసుకోవడానికి మరింత పరిశీలన అవసరమని స్పష్టం చేసింది. ఈ వివాదంపై మమతా బెనర్జీ వర్గం, ప్రత్యర్థి వర్గం ప్రతినిధుల వాదనలు విన్న అనంతరం ఈసీ ఈ నిర్ణయానికి వచ్చింది. ఎన్నికల గుర్తుల కేటాయింపునకు సంబంధించిన 1968 నాటి నిబంధనల ప్రకారం వివాదాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది.

**రెండు వర్గాలకు కొత్త పేర్లు, గుర్తులు**

అక్టోబర్ 6న జరగనున్న బంగాల్ అసెంబ్లీ ఉపఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రెండు వర్గాలకు ఈసీ తాత్కాలికంగా కొత్త పేర్లు, గుర్తులు కేటాయించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి 'మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' అనే పేరు, 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును కేటాయించింది. మరో వర్గానికి 'డెమొక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్' పేరు, 'ఎన్వలప్' గుర్తు ఇచ్చింది. ఈ కేటాయింపులు ప్రస్తుతం జరగనున్న ఉపఎన్నికల కోసం మధ్యంతరంగా వర్తిస్తాయని ఈసీ పేర్కొంది.

**'పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం'**

ఈసీ నిర్ణయంపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పార్టీ పేరు, గుర్తును కోల్పోవడాన్ని తల్లి తన బిడ్డను



కోల్పోయిన బాధతో పోల్చారు. ఈ పరిణామాన్ని దేశ ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డేగా అభివర్ణించారు. అయితే ఈసీ ఏర్పాటు చేసిన మధ్యంతర వ్యవస్థను తుది పరిష్కారంగా అంగీకరించబోమని మమత స్పష్టం చేశారు. పార్టీ అసలు పేరు, సంప్రదాయ గుర్తును తిరిగి పొందేందుకు రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తానని ప్రకటించారు. మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌లో ఎన్నికల సంఘంతో పాటు బంగాల్? అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న రితబ్రత బెనర్జీని ప్రతివాదులుగా చేర్చారు. ఈసీ తీసుకున్న మధ్యంతర నిర్ణయాన్ని రద్దు చేసి, పార్టీ అసలు పేరు, గుర్తుపై తమ హక్కును కొనసాగించేందుకు అనుమతించాలని ఆమె న్యాయపరమైన సవాల్ చేశారు.

**ఉపఎన్నికల నేపథ్యంలో కీలక పరిణామం**

బంగాల్‌లోని నందిగ్రామ్, రేజీనగర్ అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 6న ఉపఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 9న జరగనుంది. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు ఏ పేరుతో, ఏ గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగుతాయన్న అంశానికి ప్రాధాన్యత ఏర్పడింది. అయితే ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి రబియుల్ ఆలం చౌదరి రేజినగర్ ఉప ఎన్నిక బరి నుంచి వైదొలిగారు. తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ శుక్రవారం నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి వైదొలిగారు. ఈ మరుసటిరోజే మరో అభ్యర్థి కూడా వెనక్కి తగ్గడం గమనార్హం.

**అసలు వివాదం ఎలా మొదలైంది?**

టీఎంసీలో ప్రస్తుత సంక్షోభానికి 2026 అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీలో ఏర్పడిన విభేదాలు నేపథ్యంగా నిలిచాయి. క్రమంగా ఈ విభేదాలు శాసనసభా పక్షానికి, ఆ తర్వాత పార్లమెంటరీ విభాగానికీ విస్తరించాయి. పార్టీ అంతర్గత విభేదాల నేపథ్యంలో 58 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీని శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నారని, స్పీకర్ నుంచి గుర్తింపు పొందారని వార్తా నివేదికలు పేర్కొన్నాయి. దీంతో టీఎంసీ తన 28 ఏళ్ల చరిత్రలో మొదటి పెద్ద విభజనను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడింది. తర్వాత ఈ వివాదం పార్లమెంటుకూ చేరింది. 20 మంది లోక్‌సభ సభ్యులు ప్రత్యేక బ్లాక్‌గా వ్యవహరించేందుకు స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయడం ద్వారా విభేదాలు మరింత స్పష్టమయ్యాయి. ఈ పరిణామాల మధ్య పార్టీ పేరు, గుర్తుపై ఇరు వర్గాల హక్కుల పోరు ఎన్నికల సంఘం ముందుకు వెళ్లింది.

## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

రానున్న 20 ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ధీమా వ్యక్తం చేశారు. దేశం భారీ మార్పులతో అద్భుతమైన భవిష్యత్తు వైపు దూసుకుపోతోందని ఉద్ఘాటించారు. ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న భారత జీడీపీ రానున్న రెండు దశాబ్దాల్లో 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని డోభాల్ వెల్లడించారు. ప్రధాని మోదీ చెప్పినట్లే 2047 వరకు ఉన్న సమయం నిజంగా 'అమృత కాలం' అని ఆయన అభివర్ణించారు. ఇలాంటి పరివర్తనాత్మక యుగంలో జీవిస్తున్న విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రసంగించారు.

"నేటి యువతరం ముందు ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. మీ ముందు తరాల వారు బానిసత్వంలో మగ్గిపోతూ ఎన్నో కష్టాలు పడ్డారు. ఇప్పుడు మీ ముందున్నటువంటి అవకాశాలు వారికి రాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు మీ కోసం మరింత అనుకూలంగా మారాయి. వృద్ధి సాధించడంలో ఏ దేశానికైనా సాంకేతికత అత్యంత కీలకమైన చోదక శక్తిగా ఉండే దశలోకి మీరు అడుగుపెడుతున్నారు. సమయం మీకు అనుకూలంగా ఉంది. మీలో అపారమైన శక్తి ఉంది. మీ ముందు ఇంకా ఎన్నో దశాబ్దాల భవిష్యత్తు ఉంది. రానున్న ఆరు, ఏడు దశాబ్దాల కాలంలో మీరు ఎన్నో అద్భుతాలను సాధించగలుగుతారు. అంతేకాదు, మీ జీవిత ప్రయాణంలో శ్రీరాముడి వలే ధైర్యంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే, రాముడు చూపించిన ధైర్యసాహసాల కారణంగానే రాక్షస సంహారం కోసం విశ్వామిత్ర మహర్షి ఆయన్ను ఎంచుకున్నారు."

**'సొంత విధానాన్ని రూపొందించుకోవాలి'**

ఒక నాయకుడిగా ఎదగడానికి సొంత విధానాన్ని రూపొందించుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం చాలా కీలకమని అజిత్ డోభాల్? పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభ రోజుల్లో సిక్కింలో పనిచేసిన అనుభవాలను ఆయన పంచుకున్నారు. "అప్పట్లో నేను ఐపీఎస్ అధికారిగా ఉన్న సమయంలో సిక్కింలో ఇంటెలిజెన్స్ ఇన్‌ఛార్జ్‌గా నన్ను నియమించారు. ఆ వృత్తికి నేను కొత్త. అంతేకాదు, అప్పుడు సిక్కిం ఇంకా భారత్?లో పూర్తిగా విలీనం కాలేదు. ఆ ప్రక్రియ జరుగుతోంది. ఆ సమయంలో, సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించడం, పీఎల్‌ఏ కదలికలు, చైనా సైన్యం కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించడం వంటి బాధ్యతల్లో ఒకటిగా ఉండేవి. ఒకసారి, సరిహద్దు ప్రాంతంలో ఇంటెలిజెన్స్ మిషన్ (గూఢచారి కార్యకలాపం) చేపట్టాం. ఆ సమయంలో సరిహద్దు దాటించి వెళ్లిన ఒక నిఘా బృందం నిర్ణీత సమయంలోగా తిరిగి రాలేకపోయింది. వాళ్లు, అసలు బతికి ఉన్నారో లేదో, వారికి ఏమైందో తెలియకపోవడం వృత్తిపరంగానే కాకుండా మానవీయ కోణంలో కూడా నాకు తీవ్ర ఆందోళన కలిగించింది. అప్పుడు నాకు ప్రధాన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు కొంతమందిని అవతలి వైపుకు పంపావా?' అని పై అధికారి నన్ను ప్రశ్నించారు. నేను, 'నాకు తెలియదు. వారు ఇప్పటికే రావాల్సింది, కానీ రాలేదు' అని చెప్పాను. అప్పుడు ఆయన, 'వారు ఇప్పుడు చైనా అదుపులో ఉన్నారు' అని చెప్పారు. ఆ తర్వాత చైనా వాళు వారిని పట్టుకుని విచారించి చర్చలు లేదా ఒప్పందం తర్వాత తిరిగి పంపించారు. అనంతరం ఆ విషయంపై విచారణ చేపట్టారు. ఆ సమయంలో నా కెరీర్ ముగిసిపోయిందని భావించా. మళ్లీ కొత్త కెరీర్ మొదలుపెట్టాల్సి వస్తుందని అనుకున్నా. కానీ, అందులో నా తప్పేమీ లేదని తేలింది" అని డోభాల్? పేర్కొన్నారు.

## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా భారత్ అడుగులు వేస్తోందని, ఇందులో యువత పాత్ర చాలా కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్ వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు) దేశ యువతకు కొత్త కెరీర్ అవకాశాలకు మార్గం సుగమం చేస్తున్నాయని అన్నారు. కొత్త మార్కెట్లకు భారత వ్యాపారులు చేరుకోవడంతో పాటు, యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాల ఆధారంగా కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన 20వ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతను ఉద్దేశించి ప్రధాని ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా 51వేల మందికి నియామకపత్రాలు అందజేశారు. భారత్ ఇప్పటివరకు వివిధ దేశాలతో 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని ప్రధాని మోదీ తెలిపారు. వీటి ద్వారా భారత వ్యాపారులకు కొత్త భాగస్వామ్యాలు, కొత్త మార్కెట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. అదే సమయంలో యువతకు కెరీర్‌లో కొత్త మార్గాలు తెరుచుకుంటున్నాయని పేర్కొన్నారు. భారత యువత నైపుణ్యాలు, ప్రతిభపై ప్రపంచ దేశాల్లో విశ్వాసం పెరుగుతోందని మోదీ అన్నారు. ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, యువత నుంచి ప్రపంచానికి భారీ అంచనాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవల్లో చేరుతున్న యువత ప్రతి నిర్ణయంలోనూ దేశాన్ని అభివృద్ధి, స్వావలంబన దిశగా తీసుకెళ్లే ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. యువతకు ఇతర యువత పట్ల ప్రత్యేక బాధ్యత ఉందని చెప్పారు.

ఇటీవల ముగిసిన బ్రిక్స్ సదస్సును ప్రధాని మోదీ ప్రస్తావించారు. బ్రిక్స్ సహకారం కేవలం ప్రభుత్వాలకే పరిమితం కాకూడదని అన్నారు. భారత పారిశ్రామికవేత్తలు, రైతులు, మహిళలు, యువత కూడా ఈ భాగస్వామ్యంలో చురుకైన భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో దేశ యువత తమ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.


**'నాగరిక్ దేవో భవ' స్ఫూర్తితో సేవ**

ప్రతి రంగంలోనూ శరవేగంగా మార్పులు జరుగుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. 'నిరంతరం నేర్చుకుంటూనే మీరు ఈ స్థాయికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి మళ్లీ కొత్త విషయాలు నేర్చుకునే సరికొత్త ప్రయాణం ప్రారంభమవుతుంది. మీరు ఎల్లప్పుడూ మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి. కొత్త సాంకేతికతను, కొత్త వ్యవస్థలను అర్థం చేసుకోవాలి. 'మిషన్ కర్మయోగి'ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో మీకు సాయపడుతుంది. ప్రభుత్వం అసలైన బలం పౌరులకు దానిపై ఉన్న నమ్మకమే. ఆ నమ్మకం ఎలా వస్తుందంటే.. పౌరులకు ప్రభుత్వంతో ఎలాంటి అనుభవం ఎదురైందనే దాన్ని వల్ల వస్తుంది. ప్రభుత్వ సేవలో మన తారకమంత్రం ఒక్కటే కావాలి. 'నాగరిక్ దేవో భవ'. పౌరులకు సేవ చేయడమంటే దేశానికి సేవ చేయడమే. మీ పనితీరు వల్ల ఏ పౌరుడి జీవితమైనా సులభతరమైతే, అప్పుడే మీ విజయం మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుంది' అని ప్రధాన మోదీ పేర్కొన్నారు.

**51 వేల మందికి పైగా నియామక పత్రాలు**

20వ రోజ్‌గార్ మేళాలో భాగంగా 51 వేల మందికి పైగా కొత్తగా నియమితులైన యువతకు నియామక పత్రాలు అందించారు. దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులు రెవెన్యూ విభాగం, రైల్వేలు, హోం వ్యవహారాలు, ఆరోగ్యం–కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, రక్షణ తదితర కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో విధుల్లో చేరనున్నారు. ఈ 20వ రోజ్‌గార్ మేళాతో కలిపి ఇప్పటివరకు వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో సుమారు 12.75 లక్షల మంది యువతకు నియామక పత్రాలు అందినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!




**దిల్లీ:** కేంద్రం తీసుకొచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోమని, నగదు మాత్రమే తీసుకుంటామని కొందరు వ్యాపారులు బోర్డులు పెడుతున్నారు. ఒకవేళ యూపీఐ పేమెంట్ చేస్తే అదనంగా చెల్లించాలంటున్నారు. దిల్లీ శివారులోని ఘజియాబాద్‌లో ఈ తరహా బోర్డులు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. పెద్ద వ్యాపార సంస్థలు, ఇ-కామర్స్ సంస్థలతో (పీ2ఎం) చేసే రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 15 నుంచి దీనిని అమలు చేయనున్నారు. కాగా, దీనిపై వ్యాపారుల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదనపు ఖర్చును భరించేందుకు వారు ఇష్టపడటం లేదు. ఎండీఆర్ అమల్లోకి వచ్చిన తర్వాత వీలైనంత వరకు నగదునే చెల్లించాలని పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేసేవారిని ఇప్పటి నుంచే సిద్ధం చేస్తున్నారు.

## పులివెందులలో మారుతోన్న సీన్

**కడప :** పులివెందుల అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని కోట. అక్కడ ఏ గొడవలు జరిగినా, రాజకీయ ఘర్షణలు చోటుచేసుకున్నా అది కేవలం వైసీపీలోని అంతర్గత వర్గాల మధ్యనే సాగేది. ప్రత్యర్థి పార్టీల ఉనికి నామమాత్రంగానే ఉండటంతో, నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ చెప్పిందే వేదంగా చెల్లుబాటు అయ్యేది. అయితే 2024 ఎన్నికల ఓటమి తర్వాత పులివెందులలో సీన్ పూర్తిగా మారిపోయింది. దశాబ్దాలుగా ఏకఛత్రాధిపత్యం చలాయించిన వైసీపీ నాయకులు ఇప్పుడు సైలెంట్ కావడం, చాలామంది దారి చూసుకోవడం లేదా పక్కకు తప్పుకోవడంతో అక్కడ వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయిలో అడుగంటిపోతోంది.వైసీపీ ఓటమితో ఉత్పన్నమైన ఖాళీని భర్తీ చేస్తూ పులివెందులలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీయే ప్రధాన శక్తిగా అవతరించింది. అయితే, పార్టీ బలోపేతమవుతున్న కొద్దీ స్థానిక నేతల మధ్య ఆధిపత్య పోరు పెరుగుతోంది. టీడీపీలోని వేర్వేరు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. గణేష్ మండపం వద్ద జరిగిన వివాదం, తదనంతరం సాగిన కాల్పుల కలకలం, వాహనాల ధ్వంసం ఘటనలు కూడా టీడీపీలోని ఆధిపత్య రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచాయి.పుష్పనాథ్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి వర్గాల మధ్య సన్మానం వివాదంతో మొదలైన రచ్చ చివరకు గాల్లోకి తూటాలు పేలే వరకు వెళ్లాయి. పులివెందులలో తిరుగులేదని భావించిన వైసీపీ నేతలు ఈ గొడవలన్నింటినీ చూస్తూ మౌనం వహించడమే ఆ పార్టీ ప్రస్తుత దుస్థితికి అద్దం పడుతోంది.

## స్థానిక ఎన్నికల్లో కూటమిదే విజయం..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందని, వందకు వంద శాతం స్ట్రైక్ రేట్‌తో విజయాలు సాధిస్తామని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఈరోజు పర్యటించిన ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశమై మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో ఏవైనా పొరపాట్లు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్థానిక వార్డుల వారీగా బలమైన నాయకత్వాన్ని సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనే సంఖ్య కంటే, గెలిచే బలం ఉన్న స్థానాల్లో నిలబడి కచ్చితమైన విజయం సాధించడమే ప్రాధాన్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ్టి నుంచి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానున్నారని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రాజకీయాల్లో అనుభవమే అసలైన పాఠమని పేర్కొంటూ, జీవీఎంసీ పరిధిలో గతంలో గెలిచిన, రెండో స్థానంలో నిలిచిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేవలం టికెట్ వస్తే సరిపోదని... ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం కేడర్ నిరంతరం శ్రమించాలని నిర్దేశించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఐక్యత వల్లే రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కొండంత భరోసా లభించిందని, ఉత్తరాంధ్రకు వస్తున్న భారీ ప్రాజెక్టులే దీనికి నిదర్శనమని చెప్పారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని తెలిపారు.

# జగన్ మైండ్ గేమ్ స్టార్ట్...

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న పిలుపులు, వేస్తున్న పావులు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ ఆయన సాగిస్తున్న సుదీర్ఘ పోరాటంలో.. అనూహ్యంగా అధికార కూటమిలోని బీజేపీ, జనసేన పార్టీలను లక్ష్యంగా చేసుకోవడం పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఎన్ని రకాల వివరణలు ఇచ్చినా, గణాంకాలు ముందుంచినా డీఎస్సీపై తన ఆరోపణలకే కట్టుబడి ఉన్న జగన్.. ఈ క్రమంలో టీడీపీతో సాగుతున్న కూటమి నుంచి బీజేపీ, జనసేన తక్షణమే బయటకు రావాలి అని డిమాండ్ చేయడం వెనుక ఎలాంటి వ్యూహం ఉందనేది ఆసక్తికరంగా మారింది.గత కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ పెద్దలతో జగన్‌కు ఉన్న సాన్నిహిత్యం బహిరంగ రహస్యమే. గతంలో వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలోకి వచ్చాక కానీ ఆయన కేంద్ర ప్రభుత్వంపై లేదా ప్రధాని మోదీపై నేరుగా విమర్శలు చేసిన దాఖలాలు లేవు. అలాంటి జగన్, ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి నుంచి బీజేపీ, జనసేన వైదొలగాలని గొంతు ఎత్తడం వెనుక ప్రధానంగా కూటమి ఐక్యతను దెబ్బతీసే పెద్ద వ్యూహం దాగి ఉందనేది పొలిటికల్ ఎనలిస్ట్‌ల ప్రాథమిక అంచనా. 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్లే వైఎస్ఆర్‌సీపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా భవిష్యత్ సమరాల నాటికి ఈ బంధంలో చీలికలు తెస్తే తప్ప, రాజకీయంగా కోలుకోవడం



కష్టమనే ఆలోచనతోనే జగన్ ఈ డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారని భావించవచ్చు.డీఎస్సీ వివాదాన్ని కేవలం విద్యాశాఖ , టీడీపీ ప్రభుత్వ వైఫల్యంగా మాత్రమే కాకుండా, మొత్తం కూటమి ప్రభుత్వ నైతిక వైఫల్యంగా చిత్రించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని మండిపడుతున్న ఆయన, ఈ పాపంలో బీజేపీ, జనసేనలు కూడా భాగస్వాములు కాకూడదంటే వెంటనే బయటకు రావాలని నైతిక ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి భాగస్వామ్య పక్షాల్లో అంతర్గత అనుమానాలను, విభేదాలను రేకెత్తించడం ద్వారా టీడీపీని ఒంటరిని చేయాలనేది జగన్ వ్యూహంలో భాగం. ఇటీవల కాక్రోచ్ కామెంట్స్, పోరాట వ్యూహాలపై జగన్ మాట్లాడిన తీరును చూస్తే.. ఇది కేవలం కూటమిని విచ్ఛిన్నం చేసే వ్యూహమే కాకుండా, రాబోయే రోజుల్లో కేంద్రంలోని బీజేపీపై కూడా పూర్తిస్థాయిలో వ్యతిరేక గళం విప్పడానికి ఇస్తున్న ముందస్తు సంకేతామా అనే కోణంలోనూ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇన్నాళ్లూ కేంద్రంతో మైత్రిని కొనసాగించినా తమకు దక్కిన రాజకీయ ప్రయోజనం ఏమీ లేదని, ప్రతిపక్షంగా నిలదొక్కుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒకేసారి విరుచుకుపడటమే ఏకైక మార్గమని వైఎస్ఆర్‌సీపీ భావిస్తూ ఉండవచ్చు.ఈ విమర్శలు ఫలిస్తాయా అంటే ఆచరణలో అది సాధ్యపడేలా కనిపించడం లేదు. పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన, కేంద్రంలోని బీజేపీ నాయ కత్వం టీడీపీతో అత్యంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాయి. జగన్ చేస్తున్న ఈ డిమాండ్లను కూటమి నేతలు తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు. తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, క్యాడర్‌లో ఉత్సాహం నింపడానికి జగన్ ఆడుతున్న మైండ్ గేమ్ ఇది తప్ప, దీనివల్ల కూటమి విచ్ఛిన్నమయ్యే అవకాశం శూన్యమని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది. డీఎస్సీ అక్రమాల నెపంతో కూటమి పునాదులను కదిలించేందుకు జగన్ చేస్తున్న ఈ ప్రయత్నం ఏపీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందో లేక కేవలం ఒక రాజకీయ ప్రకటనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి.

# రచ్చకెక్కిన వైసీపీ పాలిటిక్స్

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ సొంత పార్టీ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేయడం శ్రీకాకుళం జిల్లా వైసీపీ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. తమ్మినేని సీతారాం రాజకీయ జీవితానికి ముగింపు ఉండదని, కేవలం విరామాలు మాత్రమే ఉంటాయని వ్యాఖ్యానించిన ఆయన, జిల్లా పార్టీ అధ్యక్షుడి పనితీరుపై నిప్పులు చెరిగారు.మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ ఖండించకపోవడం దారుణమని మండిపడ్డారు. తమ్మినేని సీతారాంకు, టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు మధ్య రహస్య రాజకీయ ఒప్పందం ఉందంటూ వైసీపీ నేతలే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై ధర్మాన సోదరులు, కుంభ రవిబాబు, భూడి ముత్యాల నాయుడు వంటి ముఖ్య నేతలు స్పందించకపోవడం దారుణమన్నారు. సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఏనాడూ వివక్ష చూపలేదని, కానీ ఇప్పుడు జిల్లాలో ఒకే కులం ప్రాబల్యాన్ని పెంచేలా పార్టీ సాగుతోందనే చర్చ జరుగుతోందన్నారు. ఆమదాలవలస ఇన్ఛార్జ్ చింతాడ రవి అభ్యర్థిత్వంపై నాయకుల్లో అభద్రత ఉందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని, కావాలంటే పార్టీ సర్వే నివేదికలను పరిశీలించుకోవచ్చని సైతం సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో పార్టీ సీనియర్ నాయకుల తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ వైఖరితో పార్టీకి ఏ ప్రయోజనం లేదన్నారు.ఆమదాలవలసలోని తమ నివాసంలో మీడియాతో మాట్లాడిన చిరంజీవి నాగ్.. శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ధర్మాన కృష్ణదాస్ వైఖరి సరిగ్గా లేదని విమర్శించారు. పార్టీకి పెద్దదిక్కుగా చెప్పుకొనే ధర్మాన ప్రసాదరావు తీవ్ర అభద్రతాభావంతో రాజకీయాలు చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడి బాధ్యతలపై ప్రశ్నిస్తూ, స్థానిక ఎన్నికల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను వేదికపై ఉన్న సీనియర్ నాయకులు ఎవరూ ఖండించకపోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. సెప్టెంబర్ 12న త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ సర్వసభ్య సమావేశం నిర్వహించింది. చింతాడ రవి అరెస్టును రాజకీయ పరిణామంగా అభివర్ణించి, తమ్మినేని సీతారాం అరెస్టు కాకపోవడానికి బంధుత్వాలే కారణమని గొర్లె కిరణ్ మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. జిల్లా పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంట్ పార్టీ పరిశీలకులు అయిన కుంబ రవి, సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావులు గొర్లె కిరణ్ కుమార్ వ్యాఖ్యల్ని ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడంలో ధర్మాన కృష్ణదాస్ విఫలమయ్యారని, ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను అడ్డుకోలేకపోయారని విమర్శించారు. కేవలం ఒక కులాన్ని ఆధారంగా చేసుకుని రాజకీయాలు చేయాలనుకుంటే ఆ విషయాన్ని నేరుగా పార్టీ అధిష్ఠానానికి స్పష్టం చేయాలని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాల్లో వైసీపీ ఒక్క సీటూ గెలవదని తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ చేసిన వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

# ఆర్థిక రాజధానిగా విశాఖ

**విశాఖపట్టణం :** విశాఖపట్నం భవిష్యత్‌లో మరింత వేగంగా విస్తరించే అవకాశాలున్న నగరంగా మారుతోంది. ఐటీ రంగం, డేటా సెంటర్లు (, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ నగరానికి వచ్చే ప్రజల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు నగరానికి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. దీంతో రాబోయే సంవత్సరాల్లో విశాఖ జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలతో పాటు నగర మౌలిక సదుపాయాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రవాణా, విద్యుత్, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటి లభ్యత వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి వనరులతో భవిష్యత్ అవసరాలను తీర్చడం కష్టమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ విషయంలో సింగపూర్ ) అనుసరిస్తున్న నీటి నిర్వహణ విధానాలను ఉదాహరణగా తీసుకోవచ్చునే అభిప్రాయం ఉంది. సహజ నీటి వనరులు పరిమితంగా ఉన్న సింగపూర్.. వర్షపు నీటిని సేకరించడం, ఉపయోగించిన నీటిని శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం, సముద్రపు నీటిని డీశాలినేషన్ చేయడం వంటి పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తోంది. ముఖ్యంగా నీటి పునర్వినియోగం సముద్రపు నీటిని తాగునీటిగా మార్చే సాంకేతికత ద్వారా అక్కడ నీటి అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సమకూర్చుకుంటున్నారు.

ఈ విధానం విశాఖకు కూడా ఉపయోగపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.విశాఖ చుట్టుపక్కల ఉన్న రిజర్వాయర్లు కూడా నగర నీటి అవసరాలకు ముఖ్యమైన వనరులే. వాటిలో పూడిక తొలగించడం, సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక నిర్వహణ పద్ధతులు అమలు చేయడం ద్వారా నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడంతో పాటు కొత్త నీటి వనరులపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందిపోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరిజలాలను విశాఖకు తీసుకురావడం కూడా భవిష్యత్ నీటి అవసరాలకు ఉపయోగపడే అంశంగా భావిస్తున్నారు. ఈ నీటిని నిల్వ చేసేందుకు నగరం చుట్టూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అదే సమయంలో సముద్రం అందుబాటులో ఉన్నందున పెద్ద స్థాయిలో డీశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలించవచ్చు.తాగునీరు, పరిశ్రమలు, భవిష్యత్ జనాభా అవసరాలను ఒకే ప్రణాళికలోకి తీసుకువచ్చి సమగ్ర వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే నీటి సరఫరాను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. వర్షపు నీటి సంరక్షణ, రీసైక్లింగ్, రిజర్వాయర్ల ఆధునీకరణ, గోదావరి జలాల వినియోగం, డీశాలినేషన్ వంటి మార్గాలను కలిపి ముందుకు తీసుకెళ్లగలిగితే విశాఖ భవిష్యత్ నీటి అవసరాలకు ముందుగానే సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

## నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

అంచనా వేస్తూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు రాకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులు, వ్యవసాయ రంగంపై సమగ్ర కార్యాచరణ కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో రైతులకు అందుబాటులో ఉన్న సాంకేతిక సేవలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేలా మైక్రో ఇరిగేషన్‌ను విస్తృతంగా అమలు చేయాలని ఆదేశించారు. అన్నదాతలను సూక్ష్మ సేద్యానికి మరింతగా అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏపీఎంఐపీ కింద కర్షకులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి

సాంకేతిక సేవలు రైతులకు సులభంగా చేరేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించాలన్నారు. పంటలకు నీటి అవసరం, అందుబాటులో ఉన్న వనరులను బట్టి రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యం వైపు అన్నదాతలను మళ్లించే కార్యాచరణను కూడా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. హై రిస్క్ ప్రాంతాల్లో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చారు. విశాఖ తాగునీటి సరఫరాపై చంద్రబాబు ప్రత్యేకంగా అధికారులతో చర్చించారు. నగరంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. బోర్లపై ఆధారపడే ప్రాంతాల్లో అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను నింపేందుకు యుద్ధప్రాతిపదికన చేపట్టగల పనులపై అవకాశాలను పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.

### నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నంబర్ 8 కింద పైప్?లైన్? ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. ఖరీఫ్ సీజన్ 2026కు సంబంధించి ఏపీలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 513 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఇందులో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా, 245 మండలాల్లో మోస్తరుగా ఉన్నట్లు తెలిపారు. కరవు పరిస్థితులపై వ్యవసాయశాఖ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనుంది. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్రస్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలించనున్నాయి. వ్యవసాయశాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పించనుంది. అనంతరం కరవు ప్రతిపాదనలను కలెక్టర్లు రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖకు పంపించనున్నారు. ఈ ప్రతిపాదనలకు సెప్టెంబర్ 24ను తుది గడువుగా నిర్ణయించారు. సెప్టెంబర్ 29న రాష్ట్రస్థాయి కమిటీ కరవు ప్రతిపాదనలను పరిశీలించనుంది. కరవు మండలాల గుర్తింపు ప్రక్రియపై అధికారులతో జరిగిన సమీక్షలో ఆరు శాఖల నుంచి వచ్చే సమాచారాన్ని సమగ్రంగా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు అధికారులు చంద్రబాబుకు వివరించారు. వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో వర్షాభావంతో పాటు ఎల్‌నినో ప్రభావం ఉద్యాన పంటలపై ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాల్లో 1357 ఆర్ఎస్‌కేల పరిధిలోని పంటలను హై రిస్క్ కేటగిరీలో గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని వివరించారు. ఈ క్రమంలో స్పందించిన చంద్రబాబు ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

## త్వరలో విశ్వనగరంగా విశాఖ

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం ద్వారా ఇళ్లపై హక్కులు కల్పిస్తున్నాం. పేదలకు సొంతిళ్లు ఉండాలన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పని చేస్తున్నాం. సొంతిల్లు ఉండాలనేది, ప్రతి మనిషి కల. దశాబ్దాల కష్టాలు, అనిశ్చితికి నేటితో ముగింపు పలుకుతున్నాం. మీ ఇళ్లపై ఇకనుంచి వివాదం లేదు, ఎలాంటి భయం లేదు. మీ ఇళ్లపై ఇకనుంచి బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చు. రాజముద్ర వేసి మీకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. అభ్యంతరం లేని భూముల్లో పట్టాలు ఇస్తున్నాం. పేదలు స్వేచ్ఛగా బతకాలనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇంకా 35 కాలనీల్లోని 10 వేల మంది పట్టాలు కోరుతున్నారు. దేవస్థానానికి చెందిన పంచగ్రామాల్లో 12,149 మందికి పట్టాలు ఇవ్వాలి. మిగతావారికి త్వరగా పట్టాలివ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా. మీకు శాశ్వత చిరునామా కల్పించే బాధ్యత మా ప్రభుత్వానిది" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

"దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ. విశాఖ త్వరలో విశ్వనగరంగా మారుతుంది. మీరంతా గర్వంగా చెప్పుకునేలా విశాఖను మారుస్తున్నాం. అల్లూరి విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయి. టూరిజం, లాజిస్టిక్స్ హబ్‌గా విశాఖ మారనుంది. పోలవరం ఎడమ కాలువ త్వరలో విశాఖకు వస్తుంది. చంద్రబాబు విశాఖకు హైవేలు, పోర్టులు, విమానాశ్రయాలు వచ్చాయి. ఈ రెండేళ్లలో విశాఖకు 91 ప్రాజెక్టులు వచ్చాయి. ఈ విశ్వనగరంలో ప్రతి పేదవాడికీ భాగస్వామ్యం ఉండాలి."

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన

-మొదటిపేజీ తరువాయి



రూ. 9.59 కోట్లతో ఆధునికీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని పవన్ కల్యాణ్ ప్రజలకు అంకితం చేయనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకం ద్వారా చివరి గ్రామాలకు నీరు అందడం లేదన్న సమస్యకు ఈ ఆధునికీకరణతో పరిష్కారం లభించనుంది. దీని ద్వారా 52 ఆవాసాల్లోని సుమారు 97 వేల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీంతో పాటు, పిఠాపురం పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం ఏర్పాటు చేసిన 'పీఠికాపుర వనం', చందుర్తి–తాటిపర్తి బీటీ రోడ్డును కూడా ఆయన ప్రారంభించనున్నారు. మంగళవారం నిర్వహించే బహిరంగ సభలో నియోజకవర్గ రూపురేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. పిఠాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన రూ. 200 కోట్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, రూ. 118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ. 323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి భారీ పనులకు ఆయన శ్రీకారం చుడతారు. వీటితో పాటు జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద పలు తాగునీటి ప్రాజెక్టులకు కూడా పచ్చజెండా ఊపనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూడా పవన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. ఉప్పాడ తీరప్రాంత మత్స్యకారులకు ఆధునిక లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేసి వారి జీవనోపాధికి భరోసా కల్పించనున్నారు. అదేవిధంగా, 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించి వారి భూములపై హక్కులు కల్పించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటన ద్వారా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పవన్ కల్యాణ్ పటిష్ఠమైన పునాదులు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జడ్పీ ఛైర్మన్ అభ్యర్థిత్వానికి నల్లా పవన్ కుమార్ దరఖాస్తు

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 19** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జనరల్ కేటగిరీ జడ్పీ ఛైర్మన్ పదవికి పోటీ చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ తన అభ్యర్థిత్వానికి సంబంధించిన దరఖాస్తును సమర్పించారు. జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థుల పరిశీలకులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లపూడి రేణుక, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీ కారం శ్రీనివాస్ కు నల్లా పవన్ కుమార్ తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి తీసుకునే నిర్ణయాన్ని గౌరవిస్తూ, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని నల్లా పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్రీ చిట్టిబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జ్ యాళ్ల దొరబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకూరుమల్లి శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, చెల్లింగి త్రినాథ్, మాలే శ్రీనివాస్, అడపా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సుబ్బరాజు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కానూరు గ్రామము నందు ఈ రోజు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** కృష్ణ జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ పెద్ద కానూరు గ్రామము నందు ఈ రోజు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టతమముగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో గ్రామస్థులతో కలిసి పరిశుభ్రము చేసి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థులతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.
ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే



స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, నీటి కాలుష్యం ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేస్తున్నాయి.
ఆరోగ్య సమస్యలు ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీరు తాగడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ప్రజలు సమన్వయంతో పనిచేసి ప్లాస్టిక్ రహిత గ్రామముగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, వి ఆర్ ఓ సుబ్బయ్య దాస్, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గణపబత్తుల నాగ పాము, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఏ ఎన్ ఎం, ఆశవర్కర్లు, బుక్ కీపర్స్, అంగనవాడి కార్యకర్తలు, గోకపై విజయకుమార్ మరియు తదితరులు పాలొగొన్నారు

# మచిలీపట్నంలో వినాయక మండపాలను సందర్శించిన విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు

**మచిలీపట్నం, సెప్టెంబర్ 19:(మీ వార్త ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ (వి హెచ్ పి) కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం మరియు అయ్యప్ప మచిలీపట్నం పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సందర్శించి, ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇడురోడ్ల సెంటర్, కోజిల్లిపేట దర్గా సమీపంలోని వినాయక మండపం, కోజిల్లిపేట ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్ ప్రాంతాల్లోని మండపాలను సందర్శించి, వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణతో పాటు నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. నిమజ్జనం సమయంలో విగ్రహాన్ని జాగ్రత్తగా, క్రమబద్ధంగా తరలించాలని, రహదారులపై ఊరేగింపు సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రదేశంలో నీటి లోతు, ప్రవాహం మరియు ఇతర ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి, నిర్వాహకులు మరియు భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పిల్లలు, వృద్ధులు నీటిలోకి వెళ్లకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎవరూ ప్రమాదకరంగా నీటిలోకి దిగి నిమజ్జనం చేయకూడదని సూచించారు. అలాగే విగ్రహాలు, అలంకరణ సామగ్రి, ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను నీటి వనరుల్లో పడవేయకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. నిమజ్జనం అనంతరం పూజా సామగ్రి, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను సేకరించి నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని సూచించారు. శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, మండపాల్లో భక్తి గీతాలు, ఆధ్యాత్మిక సంగీతానికే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులను కోరారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు దైవభక్తి, దేశభక్తి, సామాజిక ఐక్యత, పర్యావరణ పరిరక్షణ మరియు క్రమశిక్షణకు ప్రతీకగా నిలవాలని వి హెచ్ పి ప్రతినిధులు ఆకాంక్షించారు.



నిమజ్జనం కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, అత్యంత క్రమశిక్షణతో నిర్వహించాలని వారు కోరారు.

# భూసేకరణలో అక్రమాలకు తావులేదు..

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..

**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** పోలవరం నియోజకవర్గంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్రక్రియకు సంబంధించి రైతులు, గిరిజనులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. భూసేకరణ విషయంలో అవినీతి, అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వబోమని ఎమ్మెల్యే బాలరాజు స్పష్టం చేశారు. భూములు కోల్పోతున్న రైతులు, గిరిజనులకు చట్టపరంగా అందాల్సిన హక్కులు, పరిహారం పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వన్నాఫ్ 70 పిసా వంటి గిరిజన చట్టాలను ఉల్లంఘించి గిరిజనుల భూముల విషయంలో అక్రమ లావాదేవీలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గిరిజనుల సాగు భూములను అన్యాయంగా ఇతరుల పేర్లపైకి మార్చడం లేదా మధ్యవర్తుల ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి చర్యలను సహించేది లేదన్నారు. భూసేకరణ వ్యవహారాల్లో మధ్యవర్తులు, దళారులు ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వ్యక్తులపై ఆధారాలతో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. అదేవిధంగా భూసేకరణలో మిగులు భూముల విషయంలో కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అర్హులైన గిరిజన రైతులకు భూములపై హక్కులు, సాగు అవకాశాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు.





గతంలో భూసేకరణకు సంబంధించి జరిగిన అక్రమాలపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కోరారు. అవసరమైన ఆధారాలను సేకరించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులవుతున్న కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్వాసితుల సమస్యలు, ఆర్అండ్ఆర్, భూసేకరణ అంశాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. "రైతులకు, గిరిజనులకు అన్యాయం జరగకుండా చూడటం నా బాధ్యత. భూసేకరణ ప్రక్రియలో ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు ఆధారాలు ఉంటే వాటిపై విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తాను. ప్రజల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు..

## ముప్పిన శెట్టి వారి వీధిలో శ్రీవరసిద్ధివినాయక స్వామి వారి ఉత్సవాలలోభక్తులకు భారీ అన్న సమారాధన



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 19** పోలవరం మండలం ముప్పిన శెట్టి వారి వీధిలో శ్రీ వరసిద్ధివినాయక ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నసమారాధన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తొలుత స్వామివారికి నైవేద్యం సమర్పించి అన్నసమారాధన నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుమారు మూడు వేల మందికి భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అలాగే గ్రామ పెద్దలు, మంగిన కొండ, బెజవాడ గోపి, దేవరశెట్టి శ్రీనివాసరావు, కంభంపాటి. గోపి, సంగినిడి. రాము, సోమరౌతు, మంగయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పోలవరంలో ఘనంగా,స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం




**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 19** పోలవరం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
చీపురు పట్టిన బొరగం శ్రీనివాసులు స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేస్తూ శ్రమదానంలో పాల్గొన్నారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మంగిన వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పి. నారాయణరావు, వలి నల్ల రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నారాయణ మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ,పి. నారాయణ రావు వలి నల్ల రాంబాబు సచివాలయం సిబ్బంది ఎస్ రామకృష్ణ రత్నబాబు రాజాబాబు వెంకటలక్ష్మి రమ్య కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యూపీహెచ్‌సీ కేంద్రంలో వైద్య సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే

**చింతలపూడి, సెప్టెంబర్ 19 ( మీ వార్త ప్రతినిధి)** నగర పంచాయతీలో నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే స్థానిక యూపీహెచ్‌సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సేవలపై సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో స్వయంగా కంప్యూటర్‌ను ఆపరేట్ చేస్తూ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఫ్రీన్ గారు, హెచ్ డి ఎస్ కమిటీ సభ్యులు సొంగా ఏసు పాదం గారు,సిబ్బంది మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## వినాయక మండపాలను సందర్శించిన విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా సభ్యులు

**అవనిగడ్డ సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీ నాద్ గారి సూచన మేరకు 19-9-2026 శనివారం అవనిగడ్డ ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక మండపం, పులిగడ్డ గౌడ పాలెం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం, పులిగడ్డ పాత సెంటర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం, పులిగడ్డ పల్లిపాలెం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణేష్ మండపాల ను ఏ సందర్భంలో ఏర్పాటు చేశారు వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యతను గుర్తుచేసి పోలీసువారి సూచనలను పాటిస్తూ వినాయక నిమజ్జనం విజయవంతంగా పూర్తి చేయాలని చెప్పటం జరిగినది. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రఖండ అధ్యక్షులు కమ్మిలి సుబ్రహ్మణ్యం, లంకమ్మ అమ్మవారి గుడి ఛైర్మన్ అన్నపురెడ్డి వెంకటస్వామి, అవనిగడ్డ ఖండ అధ్యక్షులు గరికిపాటి హరిబాబు, తుంగల దేవరాజ్, రేపల్లె వాసు, బండే శేషగిరి తదితర భక్తులు పాల్గొన్నారు.



# అనంతగిరి లో వైయస్సార్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం.

స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే లక్ష్యం.

గ్రామ కమిటీలకు ఐడి కార్డులు పంపిణీ.

అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం.



**అనంతగిరి,సెప్టెంబర్ 19 ( మీ వార్త )** లల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయమే లక్ష్యంగా శనివారం వై ఎస్ ఆర్ పార్టీ మండలం అధ్యక్షుడు కొర్ర సూర్యనారాయణ,నేతృత్యంలో వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం. మాట్లాడుతూ మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని రేగం పిలుపునిచ్చారు. మండలంలో నూటికి నూరు శాతం ఎంపీటీసీ, జెడ్పిటిసి,పంచాయతీ సర్పంచులు,విజయం సాధించే దిశగా పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. మండలంలో నిర్వహించిన సమావేశంలో భాగంగా వై ఎస్ ఆర్ పార్టీ లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గ్రామ కమిటీలకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐడి కార్డులు పంపిణీ చేశారు.

**అభ్యర్థుల ఎంపికపై స్పష్టత**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచులు,ఎంపీటీసీ,జెడ్పిటిసి,అభ్యర్థులుగా మహిళ నుండి ఒకరు పురుషులలో నుండి ఒకరు ప్రతి స్థానంలో ముందస్తు జాగ్రత్త తో స్థానిక నాయకులే ఎంపిక చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అంతర్గతంగా పూర్తి సమాచారం సేకరిస్తోందని,పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. స్థానిక సర్పంచులు,ఎంపిటిసి, జడ్పీటీసీల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని సీటు ఎవరికి వచ్చినా, ఎవరికి రాకపోయినా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. గిరిజనులపై అధినేత చూపుతున్న అభిమానానికి ప్రాధాన్యతకు తగ్గట్టుగా పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు రేగం చాణక్య,మాజీ మండల అధ్యక్షులు శెట్టి ఆనంద్, ఎంపీపీ మితుల,మాజీ ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పరిశీలకులు సన్యాసిరావు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగ బోయిన స్వామి,ఫోరమ్ అధ్యక్షులు పాంగి అప్పారావు,వైస్ ఎంపీపీ దూరు జయవర్ధని, పార్టీ సీనియర్ నాయకులు బాడం నాగేష్ రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ విషయంలో అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులా

**కుక్కునూరు, సెప్టెంబర్ 19(మి వార్తా ప్రతినిధి)** : అంగన్వాడీ వర్కర్లు, మినీ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పెన్షన్ దరఖాస్తులను నాట్ ఎలిజిబుల్ అంటూ తిరస్కరించడం సరికాదని, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాల్సిందేనని సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కుక్కునూరు డిప్యూటీ ఎంపీడీవో షరీఫ్ కు సిఐటియు కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఏళ్ల తరబడి తక్కువ గౌరవ వేతనాలతో అంగన్వాడీ సిబ్బంది ప్రజలకు, చిన్నారులకు సేవలందిస్తున్నారని, వారిని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించకూడదని అన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులైతే వారికి కనీస వేతన స్కేలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రెగ్యులర్ ఉద్యోగుల వేతనాలు, సర్వీస్ ప్రయోజనాలు ఇవ్వకుండా పెన్షన్ విషయంలో మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించి దరఖాస్తులను తిరస్కరించడం ఏంటని నిలదీశారు. పెన్షన్ దరఖాస్తుల్లోని " ప్రభుత్వ ఉద్యోగి పారామీటర్ అంశాన్ని సరిచేసి, అంగన్వాడీ సిబ్బంది వాస్తవ ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తిరస్కరించిన దరఖాస్తులను పునఃపరిశీలించి అర్హులైన అంగన్వాడీ సిబ్బందికి పెన్షన్లు మంజూరు చేయాల్సిందే అన్నారు. సెప్టెంబర్ 7 నుంచి 18 వరకు కేవలం 12 రోజులు మాత్రమే పెన్షన్ దరఖాస్తులకు అవకాశం ఇవ్వడం వల్ల అనేక మంది అర్హులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గడువు ముగిసిందనే కారణంతో అర్హులను పెన్షన్‌కు దూరం చేయకుండా మొదటి దశలో దరఖాస్తు చేయలేకపోయిన అర్హులందరికీ రెండో దశలో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాల్సిందే అన్నారు. పత్రాల్లో లోపాలు ఉన్నవారికి సరిచేసుకునే అవకాశం ఇచ్చి, దరఖాస్తులను తిరస్కరించకుండా పునఃపరిశీలించాలని సిఐటియు డిమాండ్ చేసింది. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు నాయకులు దార కృష్ణ, కోట రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఎల్బీ పట్టా అందుకున్న తల్లాడ వాసి గంజాయి శివ.

ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా తొలి కాన్వొకేషన్‌లో పట్టా ప్రదానం.

సండ్రా గారి ఆశయాలతో చురుకుగా పనిచేసే వ్యక్తిగా మంచి గుర్తింపు.

**తల్లాడ మీ వార్త ప్రతినిధి.19.9.2026**

ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా నిర్వహించిన తొలి కాన్వొకేషన్ 2026 లో గంజాయి శివ బ్యాచిలర్ ఆఫ్ లాస్.గాాదీ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతితో కొనసాగుతున్న హైదరాబాద్ చాంద్రాయణగుట్టలోని ఇస్లామియా కాలేజ్ ఆఫ్ లా నుంచి ఆయన న్యాయ విద్యను విజయవంతంగా పూర్తిచేశారు. తల్లాడ మండల కేంద్రానికి చెందిన గంజాయి శివ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరుడుగా ఉంటూ,ఆయన ఆశయాలు పునికి పుచ్చుకొని సమాజ సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఈ న్యాయవాద వృత్తిని ఎంచుకున్నట్లు శివ తెలియజేశారు. ఇస్లామీయ లా కళాశాలలో న్యాయ విద్యకు సంబంధించిన నిర్దేశిత అన్ని విద్యా ప్రమాణాలను విజయవంతంగా పూర్తి చేసిన గంజాయి శివకు ఫస్ట్ కాన్వొకేషన్ 2026 సందర్భంగా ఎల్ఎల్బీ డిగ్రీని ప్రదానం చేశారు. ఈ డిగ్రీ ధ్రువీకరణ పత్రాన్ని 2026 సెప్టెంబర్ 17న జారీ చేశారు. న్యాయ విద్యను పూర్తి చేసి ఎల్ఎల్బీ పట్టా పొందడం పట్ల గంజాయి శివను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందించారు. భవిష్యత్తులో న్యాయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.




# కూర్మావతారంలో దర్శనమిచ్చిన ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారు

వెల్లువెత్తిన భక్తజనం

**ఆలమూరు, సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి )** ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి వారు భాద్రపద మాసం శనివారం సందర్భంగా శ్రీ మహావిష్ణువు అవతారాల్లో రెండవ అవతారమైన కూర్మావతారంలో దర్శనమిచ్చారు. దేవదానవుల క్షీర సాగర మథన సమయంలో సముద్రంలో కుంగిపోయిన మందర పర్వతాన్ని ఉద్ధరించడానికి స్వామి ఈ అవతారాన్ని దాల్చారని ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూర్మావతారంలో స్వామివారిని దర్శించుకోవడానికి ఆలమూరు,చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కూర్మావతారంలో స్వామివారు భారతదేశంలో ఒక్క శ్రీ కూర్మం క్షేత్రంలో మాత్రమే దర్శనమిస్తారని, అంత దూరం వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకోలేని వారికి కన్నుల పండుగ గావిస్తూ ఈ క్షేత్రంలోనే స్వామివారు కూర్మావతారంలో దర్శనం ఇవ్వడం ఎంతో ఆనందం కలిగిస్తుందని భక్తులు తెలిపారు. జయ జనార్దన...కూర్మావతార గోవిందా అంటూ నామస్మరణ చేస్తూ భక్తి తన్మయత్వంతో పులకించి పోయారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు, ఈవో నరేంద్ర కుమార్ అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



# నెల్లిపాక సెక్టార్‌లో పోషణ మహా కార్యక్రమం

గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన



**ఎటపాక, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** ఎటపాక ప్రాజెక్ట్ సీడీపీవో పి. అరుణ ఆధ్వర్యంలో నెల్లిపాక సెక్టార్ స్థాయి పోషణ మహా కార్యక్రమాన్ని శనివారం పాండురంగాపురం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో పాలు, గుడ్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. చిన్నారుల పెరుగుదల, ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఐవీఆర్ఎస్ కాల్స్‌కు స్పందించడం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. మునగాకులో ఉండే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, కుటుంబ ఆహారంలో మునగాకును భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించాలని రాధమ్మ కోరారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే పోషణ మహా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# శ్రీకృష్ణ నూతన ఆలయానికి 50,000 విరాళం అందించిన చాట్రాతి భవాని శేఖర్ దంపతులు.



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** మండల కేంద్రం జీలుగుమిల్లిలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ, ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి వైకాపా సీనియర్ నేత, శ్రీ జగదాంబ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చాట్రాతి భవాని శేఖర్ సుబ్బలక్ష్మి దంపతులు రూ.50.00 వేలు రూపాయలు విరాళం ఆలయం వద్ద ఇస్కాన్ టెంపుల్ మాలిని మాతాజీ కి అందించారు. శనివారం ఆలయం వద్ద రాధాష్టమి పర్వదినం పురస్కరించుకొని రాధాకృష్ణ విగ్రహాలకు మధుసూదనా ప్రభూజీ (కోల్ కత), అరుణ్ ప్రభూజీ లు ప్రత్యేక పూజలతో పాటు, శ్రీకృష్ణ భగవాన్ రాధా మాతా కి, పంచామృతలతో అభిషేకంనిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ భక్త బృందం పసుపులేటి కృష్ణమోహన్, గారపాటి సత్యనారాయణ, రేపాక గోపాలం, కోల పోసి కుమారి, పసుపులేటి మహాలక్ష్మి, కోల హేమలత, తనికెళ్ల లక్ష్మి, కక్కిరాల ధనలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# మండపర్తి లో అన్న సంతర్పణ పరమో ధర్మం కార్యక్రమం.

ఘనంగా నిర్వహించిన టి ఆర్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్.





**అనంతగిరి,సెప్టెంబర్ 19 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం,కాశీపట్నం పంచాయతీ మండపర్తి గ్రామంలో వినాయక చవితి పండుగ శుభ సందర్భంగా అన్న సంతర్పణ పరమో ధర్మం కార్యక్రమం హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ పాటి రవికుమార్,వైస్ చైర్మన్ ధరాపి దుక్కు, మాట్లాడుతూ..వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని యావన్మంది భక్తులు,గ్రామస్థుల కోసం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. గ్రామస్తులు యావన్మంది భక్తులు ప్రతి ఒక్కరు అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులందరూ సంపూర్ణ తృప్తితో స్వీకరించి భక్తులు స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ వింగ్ చైర్మన్ కొర్ర దారమ్మ,కమిటీ సభ్యులు గడ్డిపల్లి దేవుడు,రేపాక గంగరాజు,గరిడాపల్లి పైడితల్లి, బద్నాయన కన్నబాబు,గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోలవరం ప్రాజెక్ట్ రేపాకగొమ్ము ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం



**వేలేరుపాడు సెప్టెంబర్ 19 (మి వార్తా ప్రతినిధి)** రేపాకగొమ్ము గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తూ, ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా...ప్రతి కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించడమే ధ్యేయంగా...కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## సేవ సంకల్ప అభియాన్' నిర్వహించిన డాక్టర్ పి శైలు షాలి



**మామిడికుదురు సెప్టెంబర్ 19 ( మీ వార్త విలేఖరి రవి).** లూటుకూర్రు గ్రామం బాడిలంకలో దేశ ప్రధాని మోడీ గారి 76వ పుట్టినరోజు సందర్భంగా లూటుకూర్రు పిహెచ్సి వారు గవర్నమెంట్ వారి ఆదేశాలు ప్రకారం సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయు కార్యక్రమం బాడి లంక గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు విచ్చేసి ప్రధాని నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంతటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో, డాక్టర్ పి శైలు షా గారు, మామిడి కుదురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనం బాబు, జనసేన నాయకులు విల్ల సుబ్బారావు, అప్పన చినబాబు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఎశ్రీష్ట్రజూ కే శాంతి, ఏఎన్ఎం నగీన అబ్బాస్, మరియు ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంబరాన్నంటిన కడియద్ద భోళా శంకర యూత్ వినాయక ఊరేగింపు



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కడియద్దలో భోళా శరర యూత్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాగిన గణనాధుని ఉత్సవ ఊరేగింపు అంబరాన్ని తాకింది అనడంలో అతిశక్తి లేదు.భక్తుల సందర్శనార్థం స్వామివారిని హంస వాహనంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేశారు.ఈ ఊరేగింపులో డీజే సౌండ్,తీన్మార్ డప్పులు, గొరిల్లా,ఫేమస్ బ్యాండ్ మేళం,చిత్ర విచిత్ర వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. డీజే ల వెంబడి యువత చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. రహదారి వెంబడి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా భోళా శంకర యూత్ సభ్యులు వాహనాలను తరలించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు

## చిన్న తాడేపల్లిలో ఆకట్టుకున్న శ్రీ వరసిద్ధి వినాయక ఊరేగింపు వేడుక




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి లో శ్రీ వరసిద్ధి వినాయక యూత్ వారి ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని ఉత్సవ ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తుల సందర్శనార్థం స్వామివారిని హంస వాహనంలో ఏర్పాటుచేసి భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఉత్సవ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.ఈ ఊరేగింపులో డీజే సౌండ్,తీన్మార్ డబ్బులు, చిత్ర,విచిత్ర వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.డిజె సౌండ్ లకు యువత చేసే నృత్యాలు చూపారులను ఆకట్టుకున్నాయి. కమిటీ వారు దారి వెంబడి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు

## హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు పోలూరి రాము కళాబృందం కళా జాతర.



**భద్రాది కొత్తగూడెం :** కొత్తగూడెం మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లేబర్ అడ్డా మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో పోలూరి రాము జానపద కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటల ద్వారా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, హెచ్ఐవీ రాకుండా


## సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయకుని ఊరేగింపు..



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** మండల కేంద్రంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదురుగా వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వినాయకునికి ఆరు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. 6 వ రోజు వినాయకుని ఊరేగింపు డీజే లతో కోలాటం భజనలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధులలో అంగరంగ వైభవంగా స్వామివారి ఊరేగింపు నిర్వహించి అనంతరం స్వామివారి నిమజ్జన కార్యక్రమం సిద్ధి వినాయక యూత్ సభ్యులు నిర్వహించారు. .

## ప్రవాసాంధ్రుల సేవలు అభినందనీయం

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్




**మలికిపురం సెప్టెంబర్ 19( మీ వార్త విలేఖరి రవి).** పడమటిపాలెం గ్రామం శాంతినగర్ (నీటికన్నం)లోని సీయోను ప్రార్థన మందిరంలో నిర్వహించిన పడమటిపాలెం ప్రవాసాంధ్రుల గ్రూప్ 9వ వార్షికోత్సవ కార్యక్రమానికి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 మంది గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన ఈ ప్రాంత వాసులు ఎన్ జి ఓ గా ఏర్పడి తొమ్మిదేళ్లుగా గ్రామానికి సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఇప్పటివరకు గ్రామంలో వివిధ అవసరాల కోసం సుమారు రూ.21 లక్షల మేర సహాయం అందించడం అభినందనీయం అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఉపాధి కోసం గల్ఫ్, ఇజ్రాయెల్ వంటి దేశాలకు వెళ్లే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో ఎన్ అర్ ఐ లు మరింత భాగస్వామ్యం కావాలని, అందరం కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై సభ్యులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా ఘనంగా అన్నదానం



**ఎటపాక, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎటపాక మండలం నెల్లిపాకలో పెట్రోల్ బంకు సెంటర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పండుగ వేళ అన్నదానం నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని చాటుతున్నామని నిర్వాహకులు తెలిపారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి భాగస్వామ్యం కావడం అభినందనీయమని పలువురు స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## గోతిలో దిగబడ్డ లారీ

తప్పిన పెనుప్రమాదం

**ఆలమూరు, సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి )** పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆనంద పడాలో లేక సౌకర్యాల కల్పనలో రోజురోజుకు దిగజారుతుందని ఆవేదన చెందాలో తెలియని పరిస్థితి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలం పినపళ్లలో నెలకొంది. కొత్తూరు నుంచి వెదురుమూడి వెళ్ళే రోడ్డులో స్థానిక పశువుల ఆస్పత్రి నుంచి మురుగు కాలువ వరకూ సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉంది. ఈమధ్యలో ఓఎన్జీసీ రిగ్, పేపర్ మిల్లు, రైస్ మిల్లుల తో పాటు పలు ఇటుక బట్టీలు ఉన్నాయి. అయితే ఇన్ని పరిశ్రమలు ఉన్న ఈ రోడ్డు అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండిపోయింది. స్థానిక




ఎస్సీ పేట వద్ద గ్రామంలో నున్న రైస్ మిల్లు కు వెళుతున్న నూకల లారీ పచ్చని పంట పొలాల పక్కన ఉన్న గోతిలో వరిగిపోయి పక్కనే ఉన్న హై ఓల్టేజ్ విద్యుత్ స్థంభం సమీపంలోకి వచ్చి ఆగింది. ఆ లారీ ఏమాత్రం విద్యుత్ స్థంభం మీద పడిన పెను ప్రమాదం సంభవించి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఈ రోడ్డు లో ఏదో ఒక సమస్య ఉత్పన్న మవుతుందని ఆరోపిస్తున్నారు. ఈరోడ్డు దుస్థితి ఎప్పటికీ మారునోనని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ఓఎన్జీసీ అధికారులు సత్వరమే స్పందించి రోడ్డు అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## శ్రీవారి లడ్డూపై దుష్ప్రచారం చేసిన సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భక్తులకు క్షమాపణ చెప్పాలి

మాజీ ఎంపీ చింతా అనురాధ

**అమలాపురం, సెప్టెంబర్ 19 ( మీ వార్త ప్రతినిధి ):**తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ గతంలో కూటమి ప్రభుత్వం చేసిన అసత్య ఆరోపణలకు తాజాగా వెలువడిన ఈడీ దర్యాప్తు వివరాలతో తెరపడిందని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అన్నారు. నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ కాలేదని ఈడీ వెల్లడించిన నేపథ్యంలో, అప్పట్లో కూటమి ప్రభుత్వం చేసిన ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టమైందని ఆమె పేర్కొన్నారు.



శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన ఆరోపణలు కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని అనురాధ అన్నారు. పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుని, వైయస్ఆర్సీపీ ప్రభుత్వంపై, వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారిపై దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు.

దర్యాప్తు వివరాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, అప్పట్లో చేసిన ఆరోపణలపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు శ్రీవారి భక్తులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని చింతా అనురాధ డిమాండ్ చేశారు భక్తుల విశ్వాసాలకు సంబంధించిన పవిత్రమైన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం ఇకనైనా మానుకోవాలని కూటమి నేతలకు చింతా అనురాధ హితవు పలికారు.

## పెడనలో రైతులకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన





**పెడన సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** పెడనలో రైతులకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగినది. రైతులకు 100% రాయితీతో బ్రోమోడైలోన్ ఎలుకల మందు పంపిణీ చేయడం జరిగినది. విషపు ఎర తయారీ విధానాన్ని చేసి చూపించడం జరిగినది. 100 గ్రాముల విషపు ఎరకు తయారీకి 96 గ్రాముల నూకలు రెండు గ్రాముల నూనె మరియు రెండు గ్రాముల బ్రహ్మో డైలాగ్ మందు కలుపుకొని, 10 గ్రాముల చొప్పున ఎలుక బొరియలు ఉన్న దగ్గర పొట్లాలుగా కట్టి బొరియల్లో వేయవలసిందిగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య కార్యాచరణ ప్రణాళిక ఏమనగా మొదటి రోజు పొలంలోని మరియు గట్లపైన ఇతర పోరంబోకు భూములలో ఉన్న ఎలుకల ఒరియాలను అన్నిటిని మట్టితో మూసివేయాలి ,రెండవ రోజు తెరుచుకున్న బొరియలు లెక్కించి వాటిని సజీవ ఎలుకల బొరియలుగా గుర్తించి వాటి లో ప్రోమో డైలాగ్ మందు కలిపిన ఎర్రను 10 గ్రాములు చొప్పున బొరియల దగ్గర వేసి మూసివేయాలి. ఈ మందు తిన్న రెండు నుంచి నాలుగు రోజుల తర్వాత ఎలుకలకు అంతర్గత రక్తస్రావం వలన ఎలుకలు మరణిస్తాయని రైతులకు మండల వ్యవసాయ అధికారిని సజ్జ.జెన్నీ తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెడన గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్ .సుభాష్, వై. నాగేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## డిజె సౌండ్ లపై మంత్రి లోకేష్ వ్యాఖ్యలు బాధ్యతారహితం

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ



**ముమ్మిడివరం,సెప్టెంబర్ 19( మీ వార్త ప్రతినిధి )** రాష్ట్రంలో డీజే సౌండ్ల పేరుతో విపరీతంగా పెరిగిపోయిన రణగొణ ధ్వనుల వల్ల అనేకమంది యువకులు అకాల మరణం చెందుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తుంటే, మరోవైపు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుండం అత్యంత విచారకరమని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి కాశి రామకృష్ణ ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యార్థులు,యువత భవిష్యత్తును,ఆరోగ్యాన్ని కాపాడాల్సింది పోయి,డీజే వాహనాలను అసలు సీజ్ చేయవద్దని,ఎలాంటి ఆంక్షలు లేకుండా అనుమతులివ్వాలని పోలీసులపై బహిరంగంగా ఒత్తిడి తేవడం నారా లోకేష్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు శబ్ద తీవ్రత వల్ల చిన్న వయసులోనే గుండెపోటుతో యువత ప్రాణాలు కోల్పోతుంటే,ఆ చావులను ఆపడం మాని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఆదేశాలు ఇవ్వడం ఏరకమైన పాలన అని ప్రశ్నించారు. విద్యాశాఖను,రాష్ట్రంలో యువతను గాలికి వదిలేసి, ప్రతి చిన్న విషయానికీ ఎక్స్ వేదికగా హోంమంత్రికి, పోలీసులకు ఉచిత సలహాలు ఇస్తూ చౌకబారు ప్రచార ఆర్భాటాలకు దిగడం లోకేష్ అజ్ఞానానికి పరాకాష్టని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పర్యావరణ నిబంధనలను బొందపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న మంత్రి లోకేష్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, డీజీ కారణంగా ఏ ఒక్కరి ప్రాణం కోల్పోయిన దానికి నారా లోకేష్ బాధ్యత వహించాలి.డీజేల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని కాశి రామకృష్ణ డిమాండ్ చేశారు.

# పితృకార్యాల షెడ్‌కు మరిన్ని సౌకర్యాలు..!

**పరిసరాల సుందరీకరణతో పాటు ఆరు సిమెంట్ బెంచీల ఏర్పాటు...**

**ఈదర వీరన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం...**

**ఆలమూరు, సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి )** పెనికేరు గ్రామంలో పితృకార్యాలు నిర్వహించుకునేందుకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో చెరువు గట్టుపై గతంలో నిర్మించిన పితృకార్యాల షెడ్ పరిసరాలను తాజాగా మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, కార్యక్రమాలకు వచ్చే వారు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ఆరు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర సంస్థల అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు ఈదర చిన్నబాబు తన తాతయ్య ఈదర వీరన్న పేరిట నిర్వహిస్తున్న ఈదర వీరన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సదుపాయాలను ఏర్పాటు చేశారు. గతంలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో పితృకార్యాల కోసం ప్రత్యేక షెడ్‌ను నిర్మించగా, ప్రస్తుతం దానికి అదనంగా బెంచీలు ఏర్పాటు చేయడంతో భక్తులకు మరింత సౌకర్యం కలగనుంది. పిండ ప్రదానం, ఇతర పితృకార్యాల కోసం వచ్చే కుటుంబ సభ్యులు కార్యక్రమం పూర్తయ్యే వరకు కూర్చునేందుకు వీలుగా ఆరు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధ్వానంగా ఉన్న చెరువు గట్టు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పితృకార్యాలకు అనువైన ప్రదేశంగా మార్చడంతో పాటు, దశలవారీగా మరిన్ని సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొంటున్నారు. పితృదేవతలను స్మరించుకునే పవిత్ర కార్యక్రమాలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఈదర చిన్నబాబును, ఈదర వీరన్న చారిటబుల్ ట్రస్టును పలువురు అభినందిస్తున్నారు.



# ముఖ్యమంత్రిసహాయనిధిచెక్కులను అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి

కోరుకొండ సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లా రాజానగరంనియోజకవర్గంలో పలువురుకి వైద్యం అనంతరం రాజానగరం నియోజకవర్గంశాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు అందజేసారు. కనుపూరు గ్రామానికి చెందిన సేనాపతి లావణ్యకి రూ.29,461, మనుపాటి వీరబాబుకి రూ.37,600, మంచెల రాకేష్ కి రూ.20,000/, కోరుకొండ అక్కారావుకి రూ.63,606, గూటాల అన్నవరంకి రూ.23,920/
నరసాపురం గ్రామానికి చెందిన పాలెం రవితేజకి రూ.17,684/, పెదపాటి ప్రియా గంగ మహేశ్వరీకి రూ. 19,500/, కాళ్ళ నరసన్నకి రూ. 25,234/-, గుత్తుల రమణకి రూ.31,843/-, వనుమ్ మంగకి రూ.37,378/-, వల్లి అనంత లక్ష్మికి రూ.25,920/-, చొంగ అనంత లక్ష్మికి రూ.32,376/-కోరుకొండ గ్రామానికి చెందిన మల్లి రాంబాబుకి రూ. 49,811/-, వక్కలగడ్డ వరలక్ష్మికి రూ.25,166/కాపవరం గ్రామానికి చెందిన జాజుల రాంబాబుకి రూ.30,000/
ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకి, బత్తుల వెంకటలక్ష్మి కిధన్యవాదాలు తెలియజేసారు.వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోషణ, ఆరోగ్యం బాలల సంరక్షణ పై ప్రజలకు అవగాహన ఉండాలి.

**రౌతులపూడి అక్టోబర్ 19:( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న9వ జాతీయ పోషణ మాసం -- 2026 సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8, 2026 వరకు దేశవ్యాప్తంగా మన అంగన్వాడీ -- మన బాధ్యత" అనే సందేశంతో నిర్వహిస్తున్నారు. మండలంలోని అంగనవాడి కార్యకర్తలు పోషణ, ఆరోగ్యం, బాలల సంరక్షణ మరియు సామాజిక భాగస్వామ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దీనిలోభాగంగా వైవిధ్యమైన ఆహారం, తగిన పోషణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. స్థానికంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ స్థానిక ఆహారం -- ప్రోటీన్ ఆహారం పై ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించాలని మాజీ ఎం పి పి ఇటంశెట్టి భాస్కర బాబు తెలియజేసారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పి. ఎమ్. ఎమ్. వి. వై ) ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందే ప్రయోజనాలపై ప్రచారం చేపట్టనున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో వేడి వేడి భోజనం (హెచ్. సి. ఎమ్ ), బాలల అభివృద్ధికి పోషణ మరియు ప్రాథమిక ప్రీ-స్కూల్ విద్య ప్రాధాన్యత, బాలల అభివృద్ధికి పోషణ మరియు ప్రాథమిక ప్రేరణ, సామాజిక భాగస్వామ్యం మరియు జవాబుదారీతనం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీఓ వెంకట లక్ష్మి తెలియజేసారు.. పోషణ మాసం విజయవంతం కావడానికి అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములు కావాలని కోరారు. "ప్రతి అంగన్వాడీ -- మన బాధ్యత, ప్రతి బిడ్డ -- మన భవిష్యత్తు" అనే స్ఫూర్తితో పోషణ మాసాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సత్తిబాబు జట్లా. రాజా పసగడుగుల. వెంకట రమణ , అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే బొలిశెట్టి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి:ఎంపీపీ వెంకటలక్ష్మి

**పెంటపాడు సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో గ్రామాలలో అభివృద్ధి సాధించామని,గత రెండున్నరేళ్లుగా చేసిన అభివృద్ధికి బాసటగా నిలవాలని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్ ప్రజలను కోరారు.శనివారం పెంటపాడు మండలం పెంటపాడు, పడమర విప్పరు గ్రామాల్లో పలు సీసీ రోడ్లు, డ్రైన్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో గ్రామాల్లో రహదారుల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముప్పిడి వెంకటేశు, ఈఓపిఆర్డి గుడి బాలకృష్ణ,జనసేన పార్టీ పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ,టిడిపి మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు,టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, ద్వారకతిరుమల పాలకవర్గం సభ్యురాలు కసిరెడ్డి మధులత,కూటమి నాయకులు మైలవరపు పెదబాబు,దాసరి శ్రీనివాస్, కొవ్వూరి లక్ష్మణ రెడ్డి,చామన సురేష్, తాడేపల్లి ఈశ్వరరావు,దేవా బత్తుల బాబి తదితరులు పాల్గొన్నారు.



# పాల్తేరులో రైతులకు యూరియా పంపిణీ
## పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజుబాబు,,

**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,సెప్టెంబరు 19 :** మండలంలోని పాల్తేరులో శనివారం పాయకరావుపేట పిఏసిఎస్ చైర్మన్ దేవవరపు రాజుబాబు రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజుబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంకిపూడి రమేష్, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, మాకినీడి సత్తిబాబు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ దాసరి సత్యనారాయణకు ఘనసన్మానం

**ముమ్మిడివరం,సెప్టెంబర్ 19 ( మీ వార్త ప్రతినిధి ):** స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్‌గా దాసరి సత్యనారాయణ నియామకంపట్ల కొత్తలంక గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తలంక గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది దాసరి సత్యనారాయణ ముమ్మిడివరం స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్‌గా నియమతులై శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం కొత్తలంకలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నందు సన్మాన కార్యక్రమం కొత్తలంక గ్రామ ప్రజలు నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వే ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దాసరి సాయిబాబా అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మెజిస్ట్రేట్ దాసరి సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ గారి రాసినటువంటి రాజ్యాంగాన్ని తూచ తప్పకుండా పాటించాలని నా యొక్క ఆశయమని ఆయన అన్నారు. రాజ్యాంగం ద్వారా రూపొందించిన చట్టాలు పేదవారికి,ధనికులకు కుల,మత రహితంగా న్యాయం కొరకు నేను మెజిస్ట్రేట్ గా ఉన్నంతకాలం రాజ్యాంగ అనుబంధంగా మాత్రమే వ్యవహరిస్తానని ఆయన తెలిపారు.మున్సిపల్ కమిషనర్ పి.రవివర్మ మాట్లాడుతూ దాసరి సత్యనారాయణ వంటి సౌమ్యులు మెజిస్ట్రేట్ గా ఎన్నికవ్వటం ఎంతో ఆనందకరమన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తలంక మాజీ సర్పంచులు గుత్తుల మల్లికార్జునరావు, నడిమింటి సూర్య ప్రభాకరం,గేదెల రఘునాథ్ బాబా,జంగారెడ్డి రమేష్, తోలేటి రాంబాబు, ఎంపీటీసీ గీశాల దుర్గ చంద్రరావు,దాసరి దేవదాసు,చెల్లి వీరబ్రహ్మం, దాసరి సత్యనారాయణ, దాసరి గంగాధరరావు,బీర శివ,మోకా భీమారావు మోకా రాజు,కాశి శ్రీనివాసరావులతో పాటు పలువురు నాయకులు కొత్తలంక గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు




# బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో
## కోలాహలంగా గణనాధుని ఊరేగింపు వేడుక



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కడియద్ద శ్రీనివాస్ కాలనీ శ్రీ బాల గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో వినాయకుని ఉత్సవ ఊరేగింపు కోలాహలంగా జరిగింది.ఈ సందర్భంగా స్వామివారిని హంస వాహనంలో ఏర్పాటుచేసి భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా సన్నాహాలు చేశారు.ఈ ఊరేగింపులో డీజే సౌండ్,తీన్మార్ డబ్బులు, గొరిల్లా,ఫేమస్ బ్యాండ్ మేళం, చిత్ర,విచిత్ర వేషధారణలతో చేసిన ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మద్దాల పండు, అత్తులూరి శ్రీనివాస్, యాతం నాగేశ్వరావు, గంద్రోతుల పెద్దిరాజు, యాతం శివరాజు, చీమకుర్తి రవితేజ, మేడిశెట్టి పెదపండు, బోడపాటి మణికంఠ, తోట ఏసురత్నం పాల్గొన్నారు.


# స్వచ్ఛతే సేవ - పరిశుభ్రతే ఆరోగ్యానికి
## పునాది ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** స్వచ్ఛతే సేవ - పరిశుభ్రత ఆరోగ్యానికి పునాది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా తణుకు బస్టాండ్ వద్ద తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర (శాశా) పరిశుభ్రత లక్ష్య విభాగాల అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన తాడేపల్లిగూడెం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన వాతావరణాన్ని సాధించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ,మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయ డైరీ నూతన చైర్మన్‌గా దాసరి బాలవర్ధన్‌రావు

**విజయవాడ: సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డైరీ) నూతన చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధన్‌రావు బాధ్యతలు స్వీకరించనున్నారు. యూనియన్ పాలకవర్గంలో ఆయనకు చైర్మన్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. త్వరలో నిర్వహించే కార్యక్రమంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. రైతులు, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, విజయ డైరీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే దిశగా ఆయన కార్యాచరణ కొనసాగించనున్నట్లు సమాచారం.



## ఆధ్యాత్మికతకు ప్రతీక వినాయక చవితి వేడుకలు

డాక్టర్ గంటా త్రిమూర్తులు



**భీమవరం: సెప్టెంబర్ 19: మీ వార్త ప్రతినిధి:** వినాయక చవితి వేడుకలు ఆధ్యాత్మికత సమాజంలో ఐక్యత, జూసేవాభావం సోదరభావాన్ని పెంపొందిస్తాయని, భక్తులందరూ శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు అన్నారు. భీమవరం 10వ వార్డు యాదవుల వీధిలో వినాయక చవితి సందర్భంగా శ్రీకృష్ణ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని చైర్మన్ త్రిమూర్తులు ప్రారంభించారు. ముందుగా శ్రీవినాయక స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని స్వామివారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను చైర్మన్ త్రిమూర్తులు అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో భీమవరం పట్టణ జాయింట్ సెక్రటరీ యలమంచిలి శ్రీనివాసరావు, శ్రీకృష్ణ గణేష్ యూత్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువత భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అన్న సమారాధన



**భీమవరం, సెప్టెంబర్ 19: మీ వార్త ప్రతినిధి:** అన్నిదానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని, దైవ కార్యక్రమాలలో అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించడం భగవత్ సేవతో సమానమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. భీమవరం 36వ వార్డు చిన మావుళ్ళమ్మ ఆలయం వద్ద శివరావుపేట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ వార్షిక మహోత్సవంలోను, 37వ వార్డులో గోపాలకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో 18వ వార్షిక వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. దైవ కార్యక్రమంలో ఆహారాన్ని అందించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమన్నారు. ముందుగా స్వామివారిని ఎమ్మెల్యే అంజిబాబు దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమంలో 36వ వార్డు ఉత్సవ కమిటీ సభ్యులు ముత్యాల రఘు, దూది రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్రపై అవగాహన




**భీమవరం, సెప్టెంబర్ 19: ఈ వార్త ప్రతినిధి:** స్థానిక ఆర్.ఆర్.డి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక అవగాహన, పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె. ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఈకో క్లబ్ కన్వీనర్ డి. సుధాకర్, వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె. ప్రసూన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని అన్నారు. సెప్టెంబర్ నెల థీమ్ 'ఆర్.ఆర్.ఆర్'(వ్యర్థాల తగ్గింపు, పునర్వినియోగం, పునరుత్పత్తి) ప్రాధాన్యతను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పాత వస్తువులను పునర్వినియోగించడం, వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణ, తరగతి గదులను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ రహిత క్యాంపస్ కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ విద్యా మల్లేశ్వరమ్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. అరవిందస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవిధ్యమైన ఆహారంతో మెరుగైన ఆరోగ్యం



**భీమవరం, సెప్టెంబర్ 19: మీ వార్త ప్రతినిధి:** పోషణ మాసోత్సవాల్లో భాగంగా నరసింహపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమతుల ఆహారం, ఆహారంలో వైవిధ్యం, ప్రోటీన్ వినియోగం, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే వేడి భోజనం, పీఎంఎంవీవై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ పీడీ డి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనానికి వివిధ పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అవసరమన్నారు. పప్పులు, శనగలు, సోయా, గుడ్లు, పాలు, పెరుగు, చేపలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఉప్పు, చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. సీడీపీఓ టి.కె.వి. లక్ష్మీకాంతం మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే సమతుల ఆహారపు అలవాట్లు పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ డి. అనిల్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు....



**కృత్తివెన్ను సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** ఎండపల్లి పంచాయతీ గాంధీనగరం గ్రామంలో గత ఐదు రోజులుగా ఎంతో వైభవంగా జరిగిన వినాయకచవితి ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజనలు, కోలాటాలతో పాటు ఎంతో ఆసక్తికరమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శుక్రవారం రాత్రి సాంప్రదాయ బద్ధమైన శ్రీ శ్రీనివాస కళ్యాణం కన్నుల విందుగా జరిగింది. శనివారం ఉదయం ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన, మధ్యాహ్నం స్వామివారి దివ్య లడ్డు ప్రసాదం వేలంపాట, అనంతరం స్వామివారి ఊరేగింపు ఎంతో వేడుకగా జరుపుకొని రాత్రి స్వామివారి నిమజ్జనంతో ఉత్సవాలు తృప్తిగా ముగిశాయి ఈ కార్యక్రమాల్లో సతీసమేతంగా నేను పాల్గొని స్వామివారి సేవలో తరించినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను జై గణేష్ మహారాజ్ కి జై.. పిన్నెంటి రత్తయ్య
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.

## నెల్లిపాక స్వర్ణ గ్రామ ఉద్యోగుల యూనియన్‌కు నూతన కార్యవర్గం

ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ

ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయమని వెల్లడి



**ఎటపాక, సెప్టెంబర్ 19 మీ వార్త ప్రతినిధి:** పోలవరం జిల్లా నెల్లిపాక మండల స్వర్ణ గ్రామ ఉద్యోగుల యూనియన్ నూతన మండల స్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా మడకం లక్ష్మణ్ కోయ (వెల్ఫేర్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులుగా సవలం సునీత (మహిళా పోలీస్), జనరల్ సెక్రటరీగా బొక్కిలి నారాయణ, జాయింట్ సెక్రటరీగా సవలం మహేష్ (ఇంజనీరింగ్ అసిస్టెంట్), ట్రెజరర్‌గా సవలం నాగరాజు (విలేజ్ సర్వేయర్), సోషల్ మీడియా కన్వీనర్‌గా పురుషోత్తం ప్రతాప్ (వెటర్నరీ అసిస్టెంట్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. నెల్లిపాక మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్వర్ణ గ్రామ ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉద్యోగ సోదరులకు, ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నెల్లిపాక (ఎటపాక) మండలానికి చెందిన పలువురు స్వర్ణ గ్రామ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైసిపి పాయకరావుపేట పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా దోమాడ సుందరరావు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబరు 19 : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్, పార్టీ సీనియర్ బిసి నాయకులు దోమాడ సుందరరావును నియమిస్తూ ఆ పార్టీ మండల శాఖ అధినాయకత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, టౌన్ ప్రెసిడెంట్ ధనిశెట్టి మహేష్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా సహా నేతలకు పట్టణ ఉపాధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సుందరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దోమాడ సుందరరావు మాట్లాడుతూ... పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## బాలగణపతి లడ్డుని వేలంలో పాడుకున్న -అప్పన బ్రదర్స్



**మామిడికుదురు సెప్టెంబర్ 19 ( మీ వార్త విలేఖరి రవి).** బాడిలంక గ్రామంలోని బాల గణపతి లడ్డు వేలంలో, గణపతి లడ్డుని. 6,100 రూపాయలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, పాశర్లపూడి లంక సొసైటీ చైర్మన్ అప్పన వీరబాబు, అప్పన వెంకటరెడ్డి నాయుడు గణపతి లడ్డుని వేలంలో పాడుకున్నారు.

## సేవ సంకల్ప అభియాన్' నిర్వహించిన డాక్టర్ పి శైలు షా



**మామిడికుదురు సెప్టెంబర్ 19 ( మీ వార్త విలేఖరి రవి).** లూటుకూర్రు గ్రామం బాడిలంకలో దేశ ప్రధాని మోడీ గారి 76వ పుట్టినరోజు సందర్భంగా లూటుకూర్రు పిహెచ్సి వారు గవర్నమెంట్ వారి ఆదేశాలు ప్రకారం సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయు కార్యక్రమం బాడి లంక గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు విచ్చేసి ప్రధాని నరేంద్ర మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంతటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో, డాక్టర్ పి శైలు షా గారు, మామిడి కుదురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనం బాబు, జనసేన నాయకులు విల్ల సుబ్బారావు, అప్పన చినబాబు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఎశ్రీష్రజూ కే శాంతి, ఏఎన్ఎం నగీన అబ్బాస్, మరియు ఎన్డీఏ నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు,గుత్తుల సాయి



**ఐ.పోలవరం సెప్టెంబర్ 19 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం కొమరగిరిలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు దాట్ల బుచ్చిబాబు ఆయనతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి. ఈ కార్యక్రమంలో ఐ.పోలవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు,జిల్లా టిడిపి సెక్రెటరీ సాకా సీతాదేవి,శరత్ రాజు,ముదునూరి కిషోర్ రాజు,అర్థాని శ్రీనివాసరావు తదితరులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యంవంతమైన తల్లి,బిడ్డ, భారత్ పోషణ్ మాస్ లక్ష్యం: వర్తనపల్లి కాశీ



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన బిడ్డ, ఆరోగ్యవంతమైన భారతం అనేదే పోషన్ మాస్ అంతిమ లక్ష్యం అని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి అన్నారు.పోషణ్ మాసం 2026 – "మన అంగన్వాడీ – మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణం 23వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ఎంతో అవసరమని, పోషకాహార లోపం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడమే పోషణ్ మాస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాలను తమ సొంత బాధ్యతగా భావించి, పోషకాహార ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, 22వ వార్డు ఇంచార్జ్ మద్దాల మణికుమార్, అంగన్వాడీ పీటీ,కొడిత్రాపు వెంకటేష్, కంచుమర్తి సాయి, బండి దుర్గాప్రసాద్, టీడీపీ ఇంచార్జ షేక్ అజీ, బీజేపీ ఇంచార్జ వెంకటలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతి

నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 19** పోలవరం మండలం కొత్తూరు చెరువు ఆయకట్టు అభివృద్ధికి అవసరమైన పనులకు నిధులు మంజూరు చేయాలని కొత్తూరు చెరువు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పాదం ప్రసాద్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఈ మేరకు సెప్టెంబర్ 17న మంత్రికి వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు చెరువు ఆయకట్టులోని మంగళవారి కురివిడి రెగ్యులేటర్ మరమ్మతులకు సుమారు రూ.5 లక్షలు అవసరమవుతాయని తెలిపారు. అలాగే జోడిమళ్ల కురివిడి వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణానికి మరో రూ.5 లక్షలు అంచనా వ్యయం అవుతుందని పేర్కొన్నారు. చెరువు అభివృద్ధికి మొత్తం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయకట్టు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరగా చేపట్టాలని కోరారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

# అక్టోబర్ 2 న జర్నలిస్టుల కోర్కెలదినం జయప్రదం చేయండి!

ఐ.జే.యూ. సెక్రెటరీ జనరల్ సోమసుందర్.

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీజీ జయంతి రోజున జాతీయ కోర్కెలదినం జయప్రదం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐ.జే.యు.) సెక్రటరీ జనరల్ డి . సోమసుందర్ పిలుపు ఇచ్చారు. తాడేపల్లిగూడెం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో సోమసుందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సిపాయిపేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మైలవరపు రవి కిరణ్ అధ్యక్షత వహించారు.డి. సోమసుందర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని, జర్నలిస్టుల భద్రతకోసం కేంద్ర ప్రభుత్వం ఒకప్రత్యేక చట్టం చేయాలని , దేశంలో మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ అక్టోబర్ రెండవ తేదీ గాంధీజీ జయంతి రోజున జాతీయ స్థాయిలో కోర్కెల దినం పాటించాలని ఐ.జే.యు. పిలువు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పింఛను ఇవ్వాలని కూడా కోరుతున్నామని సోమసుందర్ తెలిపారు. రాష్ట్రంలో నాలుగున్నర దశాబ్దాలుగా తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఎంతో గుర్తింపును, గౌరవాన్ని పొందిందని నూతన కార్యవర్గం క్లబ్ ప్రతిష్టను పెంపొందించాలని



సూచించారు.ఎ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం, హక్కుల కోసం క్లబ్ నూతన కార్యవర్గం కృషి చేయాలని , కార్యక్రమాల్లో సభ్యులందరినీ కలుపుకుని వెళ్లాలని కోరారు. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ కు ఎంతో ఘన చరిత్ర ఉందని, రాష్ట్ర, జాతీయ పిలుపులను అమలు చేయడంలో ముందుండాలని అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మైలవరపు రవి కిరణ్ మాట్లాడుతూ తమ కార్యవర్గంపై సభ్యులు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా తాము పనిచేస్తామని, క్లబ్ గౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 31 వ తేదీన జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి జారీ చేసిన ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను యూనియన్ నాయకులు , ఎన్నికల అధికారి ఏవి రామరాజు చేతుల మీదుగా అందచేశారు.గత సంవత్సరం ప్రెస్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమాలకు చెందిన జమా ఖర్చులను ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొడమంచిలి ఆశీర్వాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దోజు మురళీ కృష్ణ, కోశాధికారి కాసాని వెంకటరత్నం, సీనియర్ పాత్రికేయులు షేక్ ఖాదర్ మొహిద్దీన్, యద్దనపూడి సుబ్బారావు, చిక్కాల రామకృష్ణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సురగాల రాంబాబు, శీలి రాజు, డోలా కళ్యాణ్, సహాయ కార్యదర్శులు చిట్రోజు కృష్ణ , కాళ్ళ సంతోష్, మాడెం సతీష్, అడ్డగర్ల చిన్న, కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, నేరెళ్ల ఎల్లారావు, చినిమిల్లి నాగ ప్రసాద్, నల్లగచ్చు రాఘవేంద్రరావు, ఎం కమల్ కుమార్, సభ్యులు రొక్కాల నాగ బుజ్జి, టి. నాగేశ్వరరావు , సింగులూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రెండవ శక్తి స్వరూపిణిగా కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న కొండలమ్మ తల్లి



**గుడివాడ సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రెండవ శక్తి స్వరూపిణిగా కొలిచిన వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న మన వేమవరం కొండలమ్మ తల్లి దేవస్థానం నందు ఈరోజు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ ఆకుల కొండలరావు ని మరియు ధర్మకర్తల చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పెదనపట్టణ ముత్యాలమ్మ తల్లి ఘఠం పోతురాజు స్వామి దేవాలయాల ధర్మకర్త సామాజిక సేవకుడు శ్రీ తోట పైడేశ్వరావు గారు ఈ సందర్భంలో ఆలయ చైర్మన్ ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను అనగా ప్రతి శుక్రవారం జరిగేటువంటి అన్నదానం గురించి అంతేగాక ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దేవాలయ షాపుల నిర్మాణం గురించి త్వరలో ఏర్పాటు కానున్న ఆలయ కళ్యాణ మండపం గురించి తెలియజేశారు ఈ సందర్భంలో వారిని అభినందిస్తూ దేవాదాయ శాఖలో గాని ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉన్న దేవాలయాల్లో గాని ఈ విధంగా సేవా తత్పరం ఉన్నటువంటి వారు పదవులు పొంది దేవాలయ భవిష్యత్తుకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేయుట వలన వారికి వారి కుటుంబానికి ఆ దేవదేవుల అనుగ్రహం ఉంటుందని ప్రతి దేవాలయ ధర్మకర్త మండలి సభ్యులు సేవా దృక్పథంలో ఆలయాల అభివృద్ధికి చేసే ఆలోచన కలిగి ఉండాలని అన్నారు తదుపరి అమ్మవారిని దర్శించుకున్నారు.

# గణేష్ నిమజ్జనాల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మైలవరం ఏసిపి అవగాహన సదస్సు



**తిరువూరు సెప్టెంబర్ 19 (మీ వార్తా ప్రతినిధి)** తిరువూరు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మైలవరం ఏసిపి రామచంద్రరావు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సీఐ. గురు ప్రకాష్ , తిరువూరు తాసిల్దార్ తిరువూరు ఎస్సై వై.వి. శాతకర్ణి, గంపలగూడెం ఎస్సై అనిల్ విస్సన్నపేట ఎస్సై, అర్జున్ రాజు, ఏ కొండూరు ఎస్సై మహాలక్ష్ముడు, పోలీసు సిబ్బంది, మరియు గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ నిమజ్జనాల కార్యక్రమాలు సందర్భంగా ఎటువంటి వివాదాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.

# ప్రతి రైతు కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి

ఉద్యాన వర్సిటీ ఉపకులపతి డా.కట్టుపల్లి ధనుంజయ రావు

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 19 (మీ వార్త ప్రతినిధి)** ప్రతి రైతు కుటుంబం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్త రావాలి అని డా. వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె ధనుంజయరావు అన్నారు. వెంకటరామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో పుట్టగొడుగుల పెంపకంపై ప్రత్యేక నైపుణ్య శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. కట్టుపల్లి ధనుంజయరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం ప్రతి రైతు కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలనే లక్ష్యంతో శిక్షణలు ఇస్తున్నామన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా పుట్టగొడుగుల పెంపకం లాభదాయకమని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ప్రోత్సాహకాలు, మార్కెటింగ్, నిల్వ సదుపాయాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి వచ్చిన 33 మంది రైతులకు ఒకరోజు శిక్షణను మూడు రోజులకు పొడిగించారు. ఈ సందర్భంగా తెలుగు కరపత్రాలను



ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ సంచాలకులు డా. సిహెచ్ రూత్, ప్రొఫెసర్ డా. జ్యోతిర్మయి మాధవి, కెవికె అధిపతి డా. సిహెచ్ కిరణ్ కుమార్, శాస్త్రవేత్తలు దేవివరప్రసాద్ రెడ్డి, రేఖ, అర్చన పాల్గొన్నారు.

# గో సంఘంలో వేమూరి ట్రస్ట్ సేవలు అభినందనీయం... లంకిశెట్టి బాలాజీ

**మచిలీపట్నం,సెప్టెంబర్ 19(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం చింతకుంటపాలెంలోని గో సంరక్షణ కేంద్రంలో శనివారం వేమూరి సేవా ట్రస్ట్ తరపున చైర్మన్ వేమూరి రమేష్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలతో వివిధ రకాల కూరగాయలు ఆకు కూరలు,పళ్ళు దాణా ఆవులకు మేతగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరపున విద్యార్థులకు పేదవారికి చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా గో సంఘానికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చినట్లుగా తెలియజేశారు. గోవులను పూజించడం ముక్కోటి దేవతలకు పూజలతో సమానమని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నంలో పురాతనమైన పుణ్యక్షేత్రం చింతపండు పాలెం గో సంరక్షణ కేంద్రం అని అన్నారు. గో సంఘంలో సుమారు రెండు వందల ఆవులను పోషించటం అభినందనీయమని అన్నారు. గో ప్రేమికులు నిరంతరం పర్యటించే గో సంరక్షణ కేంద్రంలో ఇటీవల గంజాయి బ్యాచ్ తాగుబోతులు రావడం వల్ల మహిళలు, గో ప్రేమికులు రావడానికి భయపడుతున్నారని, తక్షణమే వారిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీకి బాలాజీ విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరు మూగ



జవాలకు ఆహారము మంచినీళ్లు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామ బాబు మాట్లాడుతూ నోరులేని మూగజీవాలకు ఆహారం అందించడం మాధవ సేవతో సమానమని అన్నారు. వేమూరి చారిటబుల్ ట్రస్ట్ తీసుకున్న ఈ కార్యక్రమం పదిమందికి ఆదర్శప్రాయం అని అన్నారు. గో సంఘం ప్రధాన కార్యదర్శి పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ తటవర్తి వారి వంశికులు 59 ఎకరాలు గో సంఘానికి కేటాయించారని చైర్మన్ గుడివాడ వెంకటగున్నయ శెట్టి ఆధ్వర్యంలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మచిలీపట్నంలో ఉన్న ప్రతి ఒక్కరూ గో సంఘము అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గో సంఘం ఉపాధ్యక్షులు గుడివాడ ప్రసాద్, గోపాల కార్యదర్శి ఓలేటి చంద్రశేఖర్, మాగంటి రమణ, వేమూరి రత్నగిరి, న్యాయవాది మాటూరి రాజేష్, అన్నం బాబురావు, సాఫ్ట్వేర్ ఇంజనీర్ లంకిశెట్టి దీపక్, పెన్నేరు దేవాన్ష తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం లో ఘనంగా బీజేపీ నేత రమణ పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,సెప్టెంబర్ 19** అమలాపురంలోని జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో అయినవిల్లి మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకటరమణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ వెంకటరమణను శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, అయినవిల్లి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వెంకటరమణకు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కారంకి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్రి చిట్టిబాబు, గుంటూరు జిల్లా ఇన్‌చార్జి యాళ్ల దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మోకా సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీనివాస్, గనిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంకటరమణకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పార్టీ పట్ల అంకితభావంతో మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సత్కరించిన జిల్లా అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరికీ యనమదల వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు తనకు మరింత బాధ్యతను కల్పించాయని, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల నాయకులకు ఐడి కార్డుల పంపిణీ మరియు సన్మానం.

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 19** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం శనివారం సాయంత్రం తోత్తరమూడి వివర్స్ కమ్యూనిటీ హాల్ నందు అయినవిల్లి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతనలో అయినవిల్లి మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అయినవిల్లి మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పి.గన్నవరం నియోజవర్గం కో.ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు పి గన్నవరం మరియు నియోజకవర్గం పరిశీలకలు చింతలపాటి శ్రీనివాస్ రాజు పాల్గొని ఇటీవల వైఎస్ఆర్సీపీ జిల్లా అనుబంధ విభాగాల్లో నియమితులైన వారికి ఐడి కార్డు లతో పాటు దుస్సలవాలతో సన్మానించడం జరిగింది ఇందులో భాగంగా డా.బి.ఆర్



అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన మంద దుర్గారావు ను కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు మరియు చింతలపాటి శ్రీనివాసరాజు దుస్సాలవా ,పూలదండలు తో సన్మానించి సోషల్ మీడియా వేదికగా పార్టీ తరుపున మీరు నిలబడే విధానం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండలం



వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు మరియు సభ్యులు మాజీ వార్డ్ మెంబర్స్, గ్రామ పరిశీలకలు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఇ ఎల్.వి ఫౌండేషన్ భాస్కర్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో మెగా జాబ్ మేళా

**చౌటుప్పల్ :** ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డా.ఇరుగదిండ్ల భాస్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మున్సిపల్ పరిధి లక్కారంలోని వివిఆర్ గార్డెన్ లో శనివారం ఈఎల్‌వీ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డా:ఇరుగుదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేళాకు 75కు పైగా కంపెనీలు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించగా 3000 మంది అభ్యర్థులు హాజరవ్వగా .. 500 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. వివిధ ప్రైవేట్ సంస్థలు,కంపెనీల ప్రతినిధులు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేశారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈఎల్‌వీ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఈఎల్‌వీ భాస్కర్ మాట్లాడుతూ.. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఈ ఎల్ వి భాస్కర్ టీం,తదితరులు,పాల్గొన్నారు.